1
నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం 21 మే 2023

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

గ్రామీణ ఉపాధి చట్ట రక్షణకై పట్టణ పేదలకు ఉపాధి పనులను విస్తరింపజేయాలని ఈనెల 25న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ వ్యాకాస సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి శశిధర్ అన్నారు. శనివారం సిద్దిపేటలో సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంగం జిల్లా అధ్యక్షులు వెంకట్ మావో, సహాయ కార్యదర్శి శ్రీనివాస్ ,ఉపాధ్యక్షులు రవీంద్ర చారి, సభ్యులు కనకయ్య ,మల్లేశం, వెంకట చారి ,వెంకట్ ,కనకవ్వ, రవీందర్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఫ్యాక్స్ ఛైర్మన్



నవతెలంగాణ-కోహెడ

మండలంలోని సముద్రాల గ్రామంలోని కొనుగోలు కేంద్రాలను ఫ్యాక్స్ ఛైర్మన్ పెర్యాల దేవేందర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. అలాగే రైతుల వరిధాన్యం కొనుగోలులో ఎలాంటి సమస్యలు లేకుండా తూకం త్వరితగతిన వేసి పూర్తి చేయాలన్నారు. దళారుల చేతిలో పడి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలోనె ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిల్లి రాజయ్య, ఏఈవో సాయికృష్ణ, చందూ తదితరులు పాల్గొన్నారు.

అశ్వితకు మంత్రి హరీశ్ రావు ఆత్మీయ కానుక



నవ తెలంగాణ - సిద్దిపేట

హుస్నాబాద్ పట్టణం లో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ఎంపిసి సెకండర్ చదువుతున్న గుంటే పల్లి అశ్విత ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాలలో లో 986 మార్కులతో ప్రభుత్వ కళాశాలలో జిల్లా ఫస్ట్ , స్టేట్ లో 8వ ర్యాంక్ సాదించింది. హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ మంత్రి హరీష్ రావు తో ఫోన్ లో మాట్లాడించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు విద్యార్థి కి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

ప్రతి ఇంటికి ఇంకుడు గుంత



నవ తెలంగాణ వట్ పల్లి

ప్రతి ఇంటికి ఇంకుడు గుంత పరిశుభ్రత అవసరమని, మురుగు రహదారుల మీద ప్రవహించకుండా చూసుకోవాలసిన బాధ్యత మన గ్రామస్తులందరిదని ఎంపీడీవో జగదీశ్వర్ తెలిపారు. స్వచ్ఛభారత్ లో భాగంగా మండలంలోని పోతుల బొగుడ గ్రామంలో ఇంటింటి పరిశుభ్రతపై ప్రచారం నిర్వహించారు. ఎంపీఓ యూసుబ్ ఉన్నారు.


పట్టణ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల పట్టణ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి తెలిపారు.పట్టణ పరిధిలోని ఆరవ వార్డులో శనివారం ఆ వార్డు కౌన్సిలర్ యాట కనకమ్మ తో కలిసి చైర్ పర్సన్ సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చెవిటి లింగం,పచ్చిమడ్ల సతీష్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు పచ్చిమడ్ల అంజనీదేవి,ముస్త్యాల నాగేశ్వరరావు, రైతు సమన్వయకర్త అంకుగారి శ్రీధర్ రెడ్డి,కొమురవెల్లి దేవస్థానం కమిటీ డైరెక్టర్ పచ్చిమడ్ల సిద్ధిరాములు, మున్సిపల్ మేనేజర్ జె. ప్రభాకర్ పాల్గొన్నారు.

కాల్వ నిర్వాసితులతో ఇరిగేషన్ డీఈ సమావేశం



నవతెలంగాణ-తొగుట

డిస్ట్ బ్యూటర్ కాలువ నిర్మాణంతో గ్రామలల్లో చెరువులు,కుంటలు నిండు కుండల్ల మారుతా యని ఇరిగేషన్ డిఈ శ్రీనివాస్ రావు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ 12వ ప్యాకేజ్ లో భాగంగా మల్ల న్నసాగర్ రిజర్వాయర్ నుండి 1ఎల్ కాలువ ద్వారా ఎల్లారెడ్డి పేట మీదుగా కానుగల్ నుండి లింగంపేట గ్రామ చెరువు వరకు నిర్మించను న్న డిస్ట్ బ్యూటర్ కాలువ నిర్మాణం భూములు కోల్పో తున్న నిర్వాసితులతో కాన్గల్ గ్రామంలో వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డితో సమావేశం ఏర్పా టు చేశారు. ఇరిగేషన్ ఏఈ కిరణ్ కుమార్,మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య,భూనిర్వాసిత రైతులు బాపురెడ్డి, చంద్రారెడ్డి, రమణారెడ్డి, రామచంద్రారెడ్డి, నాగరాజు, సుభాష్ రెడ్డి,స్వామిగౌడ్,రాజవ్వ పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ పట్టణం చెందిన మిత్ర బృందం వినూత కార్య క్రమం చేపట్టింది. వివిధ ఫంక్షన్ హాల్ లో జరిగే కార్యక్రమాల్లో చివరి దశలో మిగిలే అన్నం, కూరలు మిగిలిపోతే మిత్ర బృందం కు సమాచారం వస్తుంది. అన్నం కూరలు తీసుకొచ్చి గజ్వేల్ పట్టణంలో ఉన్న పేదవారికి మిత్రబృందం అన్నదానం చేస్తుంది.

అన్ని సౌకర్యాలతో సుడా మోడల్ లేఅవుట్



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేసిన సుడా మోడల్ లేఅవుట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ప్రశాంత్ జీవన్ పాటిల్, సుడా చైర్మన్ రవీందర్ రెడ్డి తెలిపారు. సిద్దిపేట అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సుడా ఆధ్వర్యంలో సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి సమీపంలో ఏర్పాటు చేసిన సుడా మోడల్ లేఅవుట్ ప్రత్యక్ష వేలంపాటపై శనివారం విపంచి కళానిలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధునాతన అన్ని సౌకర్యాలతో కూడిన మోడల్ లేఅవుట్ ను రూపొందించడం జరిగిందని తెలిపారు. ప్రైవేట్ వెంచర్లు అనుమతి లేని వెంచర్లలో ప్లాట్స్ తీసుకుని ప్రజలు మోసపోవద్దని ప్రభుత్వ అనుమతి పొందిన సుడా మోడల్ లేఅవుట్ ను సద్వినియోగపరచుకొని ప్లాట్స్ కొనుక్కుంటే అన్ని రకాలుగా బాగుంటుందన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, ఎంపీపీ సవితా ప్రవీణ్ రెడ్డి, రూరల్ జెడ్పిటిసి శ్రీహరి గౌడ్, సుడా డైరెక్టర్ ముత్యాల కనకయ్య, సర్పంచులు జయశ్రీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దేశానికి ఆదర్శంగా తెలంగాణ

- రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు





నవతెలంగాణ-నంగునూరు

దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం మారిందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. నంగునూరు మండలం భాషాయిగూడెం, తిమ్మాయిపల్లి గ్రామంలో శనివారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామస్తులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. గ్రామ సర్పంచ్ ఏల లతా కృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అకాల వర్షాలు, వడగండ్ల వానతో చేతికొచ్చే పంట నష్టపోతున్నదని, వానాకాలం పంట నెల ముందుకు జరపాలని రైతులకు హితవుపలికారు. తిమ్మాయిపల్లి గ్రామంలో 40 లక్షలతో విలేజ్ ఫంక్షన్ హాల్ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. గతంలో దొమ్మాట నియోజకవర్గ పరిధిలో కలిసి ఉన్నప్పుడు ఈ గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేదని, ఈ తొమ్మిదేళ్లలో గ్రామం నుంచి నర్మెట్ట, కొనాయపల్లి, వెంకటాపూర్, బందారం గ్రామాలకు రహదారులు వేసుకున్నామని గుర్తు చేశారు. గ్రామంలో ప్రతీ వీధికి సీసీరోడ్లు, ఇంటింటికీ మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో ఇప్పటికే దాదాపు 28 లారీల వరి ధాన్యం వెళ్లిందన్నారు. ఈ గ్రామాన్ని పరిశుభ్రంగా నిలిపిన ఘనత గ్రామ ప్రజలదేనని, మీ భాగస్వామ్యంతో తిమ్మాయిపల్లి ఆదర్శ గ్రామంగా రాష్ట్ర స్థాయిలో పేరొందిందని పేర్కొన్నారు. పామాయిల్ తోటలు విరివిగా సాగు చేయాలని, ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ అందిస్తున్నదని రైతులంతా సద్వినియోగం చేసుకుని పామాయిల్ తోటలు పెంపకానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సబ్సిడీ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న జనుము, జీలుగు, పచ్చిరొట్టె విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని రైతులను మంత్రి కోరారు. అంతకుముందు హనుమాన్, పెద్దమ్మ, శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో కల్యాణ మండపం శంకుస్థాపన, కామరతి-బీరప్ప ఆలయాల్లో స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ మహిళా మండలి భవనం, యూత్ భవనంకు శంకుస్థాపన, తిమ్మాయిపల్లి నుంచి నర్మెట్ట వరకూ రూ.86 లక్షల వ్యయంతో రోడ్డు పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన, గ్రామ నాభి శిల బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవం, యూత్ బిల్డింగ్ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర మంత్రి హరీశ్ రావు శంకుస్థాపన, గ్రామ ఫంక్షన్ హాల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర ఆల్గా సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య, సొసైటీ చైర్మన్లు ఎల్లంకి మహిపాల్ రెడ్డి, కోల రమేష్ గౌడ్, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు ఆనగోని లింగం గౌడ్, బీఆర్ఎస్వీ మండల అధ్యక్షులు గోవిందారం రవి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ కిష్టారెడ్డి, మాజీ సర్పంచ్ మల్యాల నర్సింలు,బీఆర్ఎస్ నాయకులు కోమాండ్ల రాంచంద్రా రెడ్డి, దువ్వల మల్లయ్య, సంగు పురేందర్,కలకుంట్ల నర్సింలు,వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వీవోఏల సమస్య పరిష్కరించుకుంటే 22న కలెక్టరేట్ ముట్టడి



సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు

నవ తెలంగాణ-సంగారెడ్డి

ఐకెపీ వీవోఏల సమస్య పరిష్కరించుకుంటే ఈ నెల 22న కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నగేష్ అన్నారు. శనివారం సుందరయ్య భవన్లో వీవోఏల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐకేపీ వీవోఏలు న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం 304 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పరిష్కరించడం లేదన్నారు. నెలకు 3900 రూపాయలతో ఎలా జీవిస్తారని, కనీస వేతనం ఇవ్వాలని, సర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఎస్ జి జి సభ్యులకు ఐదు లక్షల ఇన్సూరెన్స్ పావుల వడ్డీ శ్రీనిధి డబ్బులు అభయాసం డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐకెపి వివో ఏలు అనిత, భాగ్యలక్ష్మి, కవిత, అనిత, సుమలత, రాజిరెడ్డి, వీరేశం, యమునా, ఉమా, జ్యోతి, స్వప్న, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడలు ఘనంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాస్థాయిలో ఈనెల 22 నుండి 24 వరకు నిర్వహించనున్న సీఎం కప్ క్రీడాలను ఘనంగా నిర్వహించాలని, అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అధికారులకు ఆదేశించారు. జిల్లాస్థాయిలో క్రీడా పోటీల నిర్వహణ ఏర్పాట్లపై శనివారం కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 22 నుండి 24 వరకు జిల్లా స్థాయిలో బ్యాడ్మింటన్,బాస్కెట్ బాల్, బాక్సింగ్, హ్యాండ్ బాల్, రెజ్లింగ్, స్విమ్మింగ్, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, ఖో ఖో, ఫుట్ బాల్ క్రీడలను జిల్లాస్థాయిలో నిర్వహిస్తారని తెలిపారు. బ్యాడ్మింటన్ క్రీడా పోటీలను వీ4 అకాడమీ (పోతిరెడ్డిపల్లిలోని రంజిత్ రెడ్డి ఇండోర్ కోర్టు) లో నిర్వహిస్తారని, మిగిలిన క్రీడా పోటీలను సంగారెడ్డి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మే 22 న ఇట్టి క్రీడల ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక ,వైద్య ఆరోగ్యశాఖల మంత్రి హరీష్ రావు విచ్చేసి క్రీడా పోటీలను ప్రారంభిస్తారని తెలిపారు. ఉదయం 9 గంటలకు క్రీడలు ప్రారంభమవుతాయని తెలిపారు. మండల స్థాయిలో నిర్వహించిన క్రీడలలో ఎంపికైన 87 టీమ్ ల నుండి 1119 మంది క్రీడాకారులు జిల్లాస్థాయి క్రీడలలో పాల్గొననున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో నిర్వహించిన క్రీడలలో కబడ్డీలో 343 మంది, వాలీబాల్ 347 మంది, అథ్లెటిక్స్ 108 మంది, ఖో ఖో 267 మంది, ఫుట్ బాల్ లో 54 మంది క్రీడాకారులు ఎంపికైనట్లు కలెక్టర్ తెలిపారు. టెలికాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి రాంచందర్ రావు, ఆయా కమిటీల అధికారులు,జిల్లా విద్యాధికారి, డిపిఓ, మున్సిపల్ కమిషనర్, జడ్పీ సీఈఓ, ఎంపీడీవోలు, ఆయా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ శరత్ కలెక్టర్ తో కలిసి అంబేద్కర్ స్టేడియం లో క్రీడల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. జడ్పీ సీఈవో, డి వై ఎస్ ఓ, మున్సిపల్ కమిషనర్ తదితరులు ఉన్నారు.



సమన్వయంతో పని చేయాలి



నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

విభేదాలు పక్కన పెట్టి బీఆర్ఎస్ కార్యకర్తలు సమన్వయంతో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గడప గడపకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరు పని చేయాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. శనివారం హుస్నాబాద్ మండలంలోని పోతారం గ్రామంలోని శుభం గార్డెన్ లో హుస్నాబాద్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడారు. నాలుగు జిల్లాలకు కేంద్రంగా హుస్నాబాద్ శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. గత ప్రభుత్వాలు గౌరవెల్లిని చేయలేకపోయామని, సంకల్పం, కృషి పట్టుదలతో గౌరవెల్లిని పూర్తి చేశామన్నారు. తెలంగాణ తెచ్చిన పార్టీ బీ ఆర్ ఎస్ అని, అభివృద్ధి సంక్షేమం విషయంలో ప్రజలకు సి ఎం కేసీఆర్ పై నమ్మకం విశ్వాసం ఉన్నాయని అందుకే రెండుసార్లు ప్రజలు అధికారం కట్టబెట్టారని, ప్రజల మద్దతుతో, గులాబీ సైనికుల కృషితో మూడోసారిలో బీ ఆర్ ఎస్ అధికారం లోకి రావడం ఖాయమని అన్నారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాజారెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న,బి ర్ఎస్ మండల అధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు అన్వర్, ఎంపీపీ లకావత్ మానస సుభాష్, మార్కెట్ చైర్మన్ ఎడబోయిన రజిని తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- విధిగా ట్యాబ్ ఎంట్రీ చేయాలి
- ట్రక్ షీట్ రాయాలి
- రైతులు దోపిడీకి గురి కావొద్దు
- లారీల కొరత లేకుండా చూడాలి
- అదనపు కలెక్టర్ వీరారెడ్డి



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయప్రతినిధి

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పురోగతి, సమస్యలపై శనివారం సంబంధిత శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో కొనుగోలు కేంద్రాల ఇన్చార్జీలు, సూపర్వైజరీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించ బోమన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంట వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలన్నారు. లోడ్ చేసిన ధాన్యము రైస్ మిల్లులకు వెళ్లెప్పుడు కచ్చితంగా ట్రక్ షీట్ ఉండాలని స్పష్టం చేశారు. గన్నీ బ్యాగులను డైరెక్ట్‌గా ఇవ్వరాదని, రిజిస్టర్‌లో రాసుకుని రైతులకు ఇవ్వాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రైస్ మిల్లులలో ధాన్యం దించుకోవడంలో జాప్యం జరగరాదని, మిల్లర్లు హమాలీలను ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో అధికారికంగా ఉన్న ఇన్చార్జిలే ఉండాలని తెలిపారు. సెంటర్ ఇన్చార్జి విధిగా కొనుగోలు కేంద్రంలో ఉండాలని, ఏ ఈ ఓ లు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. అదేవిధంగా రైస్ మిల్లులలో సిట్టింగ్ అధికారి విధిగా ఉండాలని సూచించారు. సంబంధిత జిల్లా అధికారులు క్షేత్ర పరిధిలో పర్యటించి ప్రతిరోజు ఒకటి రెండు కేంద్రాలను సందర్శించి తనిఖీ చేయాలన్నారు. అధికారులు ఎవరి విధులు వారు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. క్షేత్ర పరిధిలో కొనుగోలు కేంద్రాలలో ఇష్టారీతిగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డి ఆర్ డి ఓ, డి సి ఓ కు సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రం లో హాజరు రిజిస్టర్ నిర్వహించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో నిర్వహించాల్సిన ఆయా రిజిస్టర్లు నిర్వహిస్తున్నది, లేనిది పరిశీలించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఎక్కడా రవాణాకు సంబంధించి వాహనాల కొరత లేకుండా చూడాలని ఆర్డీవోలకు సూచించారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఆయా శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలని కోరారు. డి ఆర్ డి ఓ ఏపిడి , డీఎస్ఓ వనజాత, సివిల్ సప్లైస్ డిఎం సుగుణ భాయ్, జిల్లా వ్యవసాయ శాఖ , జిల్లా మార్కెటింగ్ అధికారి, డి సి ఓ , రెవిన్యూ డివిజనల్ అధికారులు,తహశీల్దార్లు, ఏ డి ఏ లు, ఏ ఓ లు, ఏ ఈ ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ జహీరాబాద్

నిధులు విడుదల చేయక గ్రామపంచాయతీలను నిర్వీర్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమాధానం చెప్పాలని టిపిసిసి నాయకులు వై. నరోత్తం డిమాండ్ చేశారు. శనివారం కార్యాలయం లో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీలు ఎన్నికై సుమారు నాలుగున్నర సంవత్సరాలు అవుతున్న ప్రభుత్వం నుండి పంచాయతీలకు నిధులు సక్రమంగా ఇవ్వడం లేదు, గ్రామపంచాయతికి రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన స్టేట్ ఫైనాన్స్ నిధులు , కేంద్ర ప్రభుత్వం నుండి 15 ఫైనాన్స్ ద్వారా, లోకల్ ట్యాక్స్ లు అన్ని కలిసి పంచాయతీల్లో జమవుతాయి . కానీ ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఒక్కసారి కూడా సరైన సమయానికి నిధులు విడుదల చేయలేదు అని ఆరోపించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పి.నాగిశెట్టి,మండల కో ఆప్షన్ సభ్యులు మైనోద్దీన్,మహ్మద్ యూసుఫ్,సుధాకర్,నబి పటేల్, సునీల్ కుమార్ టీం నరోత్తం అన్న అధ్యక్షులు, షాహిద్ పటేల్ తదితరులు ఉన్నారు

అండగా ఉండి ఆదుకుంటా

నవతెలంగాణ - చిన్నకోడూరు

మృతుల కుటుంబాలకు అండగా ఉండి ఆదుకుంటానని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ అన్నారు. చిన్నకోడూరు మండలం లోని కమ్మర్ల పల్లి, మైలారం, అల్లిపూర్,చెలకల పల్లి గ్రామాలలో మృతుల కుటుంబాలను శనివారం మంత్రి పరామర్శించారు. ఇటీవల రంగధాంపల్లి రాజీవ్ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మైలారం గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ వి గ్రామ శాఖ అధ్యక్షుడు బూరుగు వెంకటేష్ గౌడ్, కమ్మర్లపల్లి గ్రామానికి చెందిన జక్కుల నాగరాజు యాదవ్ మృతి చెందారు. అల్లిపూర్ గ్రామానికి చెందిన సత్తవ్వ కొత్త కొండ మల్లయ్య, చెలకలపల్లి గ్రామానికి చెందిన లక్కపాక లింగం శుక్రవారం మృతి చెందారు. వీరి కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. మృతుల కుటుంబాలకు ఎల్లవేళల అండగా ఉండి ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఎంపిపి కూర మాణిక్య రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, ఎంపీపీ ఉపాధ్యక్షులు కీసర పాపయ్య ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపిటీసిలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రం తనిఖీ

నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో పిఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని శనివారం సిద్దిపేట జిల్లా డిసిఒ చంద్రమో హన్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులను కొనుగోలు కేంద్రాల వద్ద అడిగి తెలుసుకున్నారు. దళారులను నమ్మి మోసపోవద్దు అన్నారు. పిఏసీఆర్ ఆధ్వర్యంలో నిర్మాణం లో ఉన్న భవనాన్ని అలిరాజపేట గ్రామంలో పరిశీలించారు. కార్యక్రమంలో జగదేవపూర్ పిఎసిఎస్ చైర్మన్ ఆరేటి ఇంద్రసేనారెడ్డి, సీనియర్ ఇన్స్పెక్టర్ రఘోత్తంరెడ్డి, సీఈఓ రాములు, డిసిసిబీ బ్యాంక్ మేనేజర్ నాగభూషణం, సిబ్బంది సత్తిరెడ్డి ఉన్నారు

మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి

నవతెలంగాణ గుమ్మడిదల

మండలంలోని నల్లవల్లి పంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన దేవాలయం మల్లికార్జున స్వామి ద్వితీయ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఆదివారం గంగకు వెళ్లడంతో పాటు బ్రహ్మోత్సవాలు ప్రారంభోత్సవం సోమవారం మల్లికార్జున స్వామివారి కళ్యాణం అన్నసంతార్పణ ఒగ్గు కథలు భక్తులను ఆకర్షించే విధంగా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో నల్లవల్లి చౌరస్తా వద్ద నూతనంగా నిర్మించిన స్వాగత తోరణం కమాన్ ప్రారంభానికి ప్రజా ప్రతినిధులు నాయకులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలి

నవతెలంగాణ రాయపోల్

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలని, దళారులను నమ్మి మోసపోవద్దని డిఆర్డిఏ పిడి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శనివారం రాయపోల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాతలు అధైర్య పడవద్దని తెలంగాణ ప్రభుత్వం చివరి వడ్ల గింజ వరకు ప్రభుత్వమే మద్దతు ధర కల్పించి కొనుగోలు చేస్తుందని తెలిపారు. వర్షం కురిసే అవకాశాలు ఉంటే టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన విభాగ నాయకులు రాజిరెడ్డి, ఏటీఎం దుర్గా ప్రసాద్, సిసిలు కిష్టయ్య, ప్రవీణ్,వివోఏలు, రైతులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె

నవ తెలంగాణ- దౌల్తాబాద్

వీవోఏల నిరవధిక సమ్మె మూడవ రోజు పురస్కరించుకొని శనివారం మండల కేంద్రంలో మండల మహిళ సమాఖ్య కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. అనంతరం స్థానిక విలేకరుల సమావేశంలో వి వోల మండల అధ్యక్షుడు సంద యాదగిరి మాట్లాడారు. కార్యక్రమంలో వివోఏలు కవిత,అనిత, రజిత,నవణిత,సంగీత, శివలక్ష్మి, బాల్ రెడ్డి,మహేందర్, సురేందర్, భిక్షపతి, గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల సమ్మెకు డీఎస్పీ సంఘీభావం

నవ తెలంగాణ మిరుదొడ్డి

మిరుదొడ్డి మండల కేంద్రంలో ఐకెపి వివోఏ ల సమస్యల పరిష్కారం కోసం సమ్మె కార్యక్రమంలో "ధర్మ సమాజ్ పార్టీ" మిరుదొడ్డి కమిటీ సంఘీభావం తెలిపారు. మండల ప్రచార కమిటీ నాయకులు లక్ష్మణ్ మహారాజ్ గారు మాట్లాడారు. కార్యక్రమంలోమండల డీఎస్పీ ప్రచార కమిటీ నాయకులు చందుమహారాజ్,లక్ష్మణ్ మహారాజ్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

యాదవ , రజక సంఘ భవన నిర్మాణాలకు భూమి పూజ

నవ తెలంగాణ కొండపాక

కొండపాక మండలం వెలికట్ట గ్రామంలో యాదవ రజక సంఘం భవనాలకు గ్రామ సర్పంచ్ అమ్ముల రమేష్ బాబు స్థానిక నేతలతో కలిసి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఆర్బిఎస్ కోఆర్డినేటర్ రాగల దుర్గయ్య, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు చింతల సాయిబాబా పిఎసిఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్, ఉప సర్పంచ్ దేశి రెడ్డి నరేందర్ రెడ్డి నాయకులు గొట్టే ఐలయ్య, పెరుగు ఆంజనేయులు, కోడెల మల్లేశం, పెరుగు స్వామి, పెరుగు తిరుపతి, బట్ట వెంకటేష్, సంజీవ్, యాదగిరి, నర్సింలు, ప్రవీణ్, రమేష్, పురుషోత్తం, పంజా నవీన్, చిక్కుడు బాను, ఇస్మాయిల్, పంచాయతీరాజ్ ఏఈ తిరుపతిరెడ్డి, కాంట్రాక్టర్ కలిముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

చదువులో ప్రథమ ర్యాంకు సాధించాలి

నవతెలంగాణ-తొగుట

ఉన్నత చదువులో ప్రథమ ర్యాంకు సాధించాలని టీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కుం బాల శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని గణపురం ఉన్నత పాఠశాలలో సమావేశం ఏర్పా టు చేశారు. పదవ తరగతిలో 100 శాతం ఉత్తీ ర్ణత సాధించిన విద్యార్థుల పూల గుచ్చం, శాలువాతో సన్మానించారు. ఎస్ఎంసి చైర్మన్ అల్లిమల్లి బుచ్చిరాజు,అన్నం రాజిరెడ్డి,పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వంగ వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

మంత్రిని కల్సి కృతజ్ఞతలు

నవ తెలంగాణ - సిద్దిపేట

వీఆర్ఏలను రెగ్యులరైజ్ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన సందర్భంగా జిల్లా వి ఆర్ ఏ లు మంత్రి హరీశ్ రావుని సిద్ది పేట క్యాంపు కార్యాలయంలో కల్సి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం మంత్రి హరీశ్‌రావును క్యాంప్ కార్యాల యంలో కలిసి వినతి పత్రాన్ని తెలంగాణ డిగ్రీ కళాశాలల గెస్ట్ ఫ్యాకల్టీల సంఘం నేతలు అందజేశారు.

అందరూ ఆర్థికంగా ఎదగాలి

నవ తెలంగాణ జహీరాబాద్

కార్యకర్తలు అందరూ ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర మైనారిటీ కమిషన్ సభ్యులు మహమ్మద్ తన్వీర్ అన్నారు. శుక్రవారం రాత్రి తూముకుంట గ్రామా సర్పంచ్ రాజు నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొని రాజు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. బీఆర్ఎస్ మాజీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు యాకుబ్ ,మాజీ కౌన్సిలర్ లు మోతీ రామ్, అబ్దుల, బిజీ సందీప్, గోవర్ధన్ రెడ్డి, నవీద్ తదితరులు పాల్గొన్నారు.

నెలలో రెండు రోజులు సమావేశం ఏర్పాటు చేయాలి

నవ తెలంగాణ - సిద్దిపేట

కార్మికుల సమస్యల పరిష్కారానికి నెలలో రెండు రోజులు అధికారులతో, ఇతర సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని సిద్దిపేట జిల్లా బిల్డింగ్ మరియు ఇతర నిర్మాణల కార్మికుల యూనియన్ ప్రధాన కార్యదర్శి కర్ణాకర్ లేబర్ అధికారులను కోరారు. శనివారం డిప్యూటీ కమిషన్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

స్వంత ఖర్చులతో కలర్ పెయింటింగ్ పనులు

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

అక్బరుపేట భూంపల్లి మండల పరిధిలోని చిట్టాపూర్ గ్రామ సర్పంచ్ పోతానక రాజయ్య రోడ్డు ప్రమాదాల నివారణకు విన్నూత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శనివారం గ్రామంలోని స్పీడ్ బ్రేకర్ల వద్ద వాహనదారులు, గ్రామస్తులు ప్రమాదాల భారీన పడి కొంతమంది గాయాలపాలు కగా....మరికొందరు మరణించిన సంఘటనలు ఉన్నాయి. ఈ విషయాన్ని గమనించిన చిట్టాపూర్ సర్పంచ్ తన స్వంత ఖర్చులతో ప్రమాదాల నివారణకు స్పీడ్ బ్రేకర్ల దగ్గర రంగులు వేయించారు. సెక్రెటరీ శ్రీనివాస్ బీఆర్ఎస్ నాయకులు, ఎండీ రఫీ,మంతూరి సందీప్, దుంపేట లింగం,దొర్నాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు

చలివేంద్రం ఏర్పాటు

నవ తెలంగాణ - సిద్దిపేట

లేబర్ కార్యాలయానికి వచ్చే కార్మికుల దాహార్తి తీర్చడం కోసం తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని హైదరాబాద్ రోడ్ లో గల తమ కార్యాలయం వద్ద చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహమ్మద్ వికార్ బాబా, సిబ్బంది, భవన నిర్మాణ రంగాల సంఘ నాయకులు దివ్య, సునిత, శ్రీను, దేవదాస్, రాము, కర్ణాకర్ పాల్గొన్నారు.

అందుబాటులో జీలుగు విత్తనాలు

నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో గల హనుమాన్ ట్రేడర్స్ లో జీలుగు, జనుము విత్తనాలు అందుబాటులో ఉంటాయని ప్రత్యేక కేంద్రాన్ని మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించడం జరిగింది. అందులో ముఖ్య అతిథిగా గజ్వేల్ మార్కెట్ కమిటి చైర్మన్ మాదాసు శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ బాలేశంగౌడ్ స్థానిక ఏఎంసి వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పరగట్ల శ్రీనివాస్ గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యులు ఇక్బాల్, ఉప సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు బింగి మల్లేష్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు , వార్డు సభ్యులు మహేష్ పాల్గొన్నారు.

బీరప్ప ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు


నవ తెలంగాణ కొండపాక

కుకునూరుపల్లి మండల కేంద్రంలో కురుమల ఆరాధ్య దైవమైన బీరప్ప మందిరం నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు కు రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దేవి రవీందర్ మాజీ సర్పంచ్ శివబలం శనివారం ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

నవ తెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట జిల్లాలో అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత ప్రగతిశీల విద్యార్థి సంఘం(ఏ ఐ పి ఎస్ యు) ఆధ్వర్యంలో స్థానిక డీఈఓ శ్రీనివాస రెడ్డి కి వినతిపత్రం అందజేసినట్లు ఏ ఐ పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు మన్నె కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఏ ఐ పి ఎస్ యు నాయకులు జోగారి రాజు, హారిక, రమేష్, సాయి కుమార్, రవి, శేఖర్ పాల్గొన్నారు.



ప్రతిభకు పట్టాభిషేకం



నవతెలంగాణ-నారాయణఖేడ్

ఖేడ్ లో డ్రైవర్లకు, కండక్టర్ల ప్రతిభకు ఆర్థిక పట్టాభిషేకం చేశామని డిపో మేనేజర్ మల్లేషయ్య చెప్పారు. శనివారం సిబ్బందితో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఏప్రిల్‌లో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన డిపో ఆణిముత్యాలు టిమ్ డ్రైవర్లు, కండక్టర్లకు నగదు పురస్కారాలు డిపో మేనేజర్ అందించారు. ఎండీ ఆదేశానుసారం ప్రతీ డిపో లాభాలలోనికి రావాలని ఆకాంక్ష మేరకు, నారాయణ ఖేడ్ డిపో సిబ్బంది సమిష్టి కృషితో డిపో ను ఈ నెల ఇప్పటివరకు రూ పాయలు 11.50 లక్షల లాభం లోనికి తీసుకువచ్చినందుకు అందరిని అభినందించారు. ఇదే స్ఫూర్తి మున్ముందు కొనసాగించి ప్రయాణికుల ఆదరణ ను క్రమేపి పెంచుకుంటూ డిపో ను ఆదర్శవంతమైన డిపో గా తీర్చిదిద్దాలని కోరారు. వేసవి దృష్ట్యా సిబ్బంది అందరికీ మజ్జిగ పంపిణీ చేశారు.కార్యక్రమంలో డిపో ట్రాఫిక్ సహాయక మేనేజర్ ప్రవీణ్ కుమార్, యంఎఫ్ దశరథ్, పి.ఆర్.ఓ పాండు, సేఫ్టీ డ్రైవర్ శరణయ్య, డిపో డ్రైవర్ కండక్టర్ సోదరులు, గ్యారేజ్ మిత్రులు మరియు సూపర్ వైజర్ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల అమ్ముతున్న వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలి

నవతెలంగాణ-సదాశివపేట



నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేస్తున్న దళారులపై డీలర్ల పై పీడీ యాక్ట్ నమోదు చేసి కఠినంగా శిక్షించాలని బిజెపి నేత శివరాజ్ పాటిల్ అన్నారు. శనివారం సదాశివపేట లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సదాశివపేట మండలం ఆత్మకూర్, పొట్టిపల్లి గ్రామాల్లో నకిలీ విత్తనాలు పురుగుమందులను తయారు చేస్తున్నా ఇప్పటివరకు అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నాయకుల అండదండలతోనే నకిలీ వ్యాపారులు దళారులు విత్తనాలను అమ్మి రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. నకిలీ విత్తనాలతో మోసపోయిన బాధిత రైతు కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకొని విత్తనాలు అమ్మేనా మోసం చేసిన డీలర్లపై కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బ్రహ్మ నంద రెడ్డి, అంజి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి తరలి రావాలి



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని కంకోల్ అభిషేక్ పంక్షన్ హాల్లో సోమవారం జెరగబోయే ఆత్మీయ సమ్మేళనానికి భారీగా తరలి రావాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్ కోరారు. మండలంలోని ఇబ్రహీంపూర్, బుదేరా, పిల్లోడి గ్రామాల్లో జెరిగిన గ్రామ సమావేశాలలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్ మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో మన రాష్టంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలతో దేశంలోనే నెంబర్ వన్ రాష్టంగా ఎదిగింది అని రాబోయే ఎన్నికల్లో మరోసారి అధికారంలోకి వస్తుంది అని కార్యాకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు అని ప్రజల అండ దండలతో మళ్ళీ అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధించడం ఖాయం అన్నారు. కార్యక్రమంలో విజయ్ కుమార్ సీనియర్ నాయకులు నవాజ్ రెడ్డి మండల రైతు బంధు అధ్యక్షులు పరశురామ్ గౌడ్ గ్రామల సర్పంచులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నరు.

మండుతున్న ఎండలు



- అల్లాడుతున్న జనాలు

నవతెలంగాణ-జిన్నారం

ఈ వేసవి సీజన్లో రోజురోజుకు ఎండలు విపరీకతంగా పెరిగిపోతుండడంతో జనాలు తీవ్రంగా అల్లాడిపోతున్నారు. ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగిపోవడంతో జనాలు ఇళ్లను వదిలి బయటకు రావాలంటేనే జంకుతున్నారు. ప్రతిరోజు ఉదయం తొమ్మిది గంటలు దాటిందంటే ఇదెక్కడి ఎండరా బాబు అంటూ ఉసురుమంటున్నారు. ప్రతిరోజు వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లాల్సిన పరిస్థితి తప్పని సరైన కొందరు జనాలు ఇంతటి భయంకరమైన ఎండలు ఎప్పుడూ చూడలేదు అంటూ వాపోతున్నారు. ప్రధానంగా ఉదయం 11 దాటితే సాయంత్రం నాలుగు గంటల వరకు ఎక్కడ చూసిన ప్రధాన రోడ్లు, రోడ్ల కూడళ్ళు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. కొందరైతే అత్యవసరమైతే తప్ప ఎండకు భయపడి జనాలు బయటకు రావడం లేదు. ప్రధానంగా ఎండలు మండిపోతుండడంతో ఇళ్లల్లో ఉన్న వారి పరిస్థితి కూడా తీవ్రమైన ఉక్కపోతతో దారుణంగా పరిస్థితులు ఉన్నాయంటూ పలువురు వాపోతున్నారు. రోజు కూలీల పరిస్థితి చెప్పనలివి కాని చందంగా ఉన్నట్టు ఆందోళన చెందుతున్నారు. రికార్డ్ చేయకండి కష్టజీవులు ఎండైనా తప్పదు కదా తాము పని చేసుకుంటేనే గుక్కెడు మెతుకులు నోట్లోకి వచ్చేయి అంటూ దీనంగా వాపోతున్నారు. ఏది ఏమైనా జిన్నారం మండలంలో 40 డిగ్రీలు దాటి ఉష్ణోగ్రతలు నమోదు కావటం తమకు తీవ్ర ఇబ్బందిగా మారింది అంటూ ఎండల పరిస్థితి ఎంత ఎక్కువ ఉందో అర్థం చేసుకోవచ్చు అంటూ పలువురు ఆందోళన చెందుతున్నారు. గడిచిన వారం రోజులుగా ఎండల పరిస్థితి మరీ దారుణంగా మారింది అంటూ వాపోతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే తలపై టోపీలు ధరించడం లేదా తల పా గాలు ధరించడం గొడుగులు చేత పట్టడం లాంటివి నిత్యకృతంగా మారాయంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా శీతల పానీయాలు ఎండల తీవ్రత దృశ్య ఎక్కువ తీసుకోవాల్సిన పరిస్థితి తాము వద్దనుకుంటున్నా తప్పడం లేదు అంటున్నారు. రాత్రి వేళల్లో ఇళ్లల్లో పరిస్థితి కూడా మరి దారుణంగా మారింది అంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లలో ఫ్యాన్లు తిరిగిన కూలర్లు పెట్టుకున్న ఉక్కపోత మాత్రం ఏమాత్రం తగ్గకపోవడంతో ప్రతిరోజు నరకయాతన అనుభవించాల్సి వస్తుందంటూ జిన్నారం మండలంలోని పలు గ్రామాల వారు దీనంగా వాపోతున్నారు.



పెరిగిన శీతల పానీయాల అమ్మకాలు

ఎండలు ముదిరిపోవడంతో మండలంలోని అన్ని గ్రామాల్లో కూడా శీతల పానీయాల అమ్మకాలు ఊపందుకున్నాయి. దీనికి తోడు గ్రామాల్లో తిరిగి అమ్ముకునే చెరుకు రసాలు, ఐస్ క్రీములు, జ్యూస్ బళ్ళు లాంటి వాటిచోట్ల గిరాకీలు కాస్త పెరిగాయి. ప్రధానంగా రోజువారిగా కూలీలు చేసే వారి పరిస్థితి ఎండకు భయపడి వివిధ పనులపై బయటకు వెళ్లకపోవడంతో తమలో కొందరికి పూట కూడా గడవడం కష్టంగా మారింది అంటూ పలువురు ఆందోళన చెందుతున్నారు. మరికొందరు మాత్రం ఎండలో పనిచేస్తున్న తమరికి ఎక్కడ వడదెబ్బ తాగుతుందో ఆరోగ్యం ఎక్కడ ఇబ్బందుల పాలవుతుందో అంటూ భయపడుతూనే పనులకు వెళ్లడం జరుగుతోందంటూ వాపోతున్నారు. మొత్తం మీద ఎండల పరిస్థితి చూస్తే నిప్పుల కొలిమి ముందు పని చేస్తున్న మాదిరిగానే ఉందంటూ పలువురు వృద్ధులు అభిప్రాయపడుతున్నారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-మునిపల్లి



మండలంలో సోమ వారం జెరిగే ఆత్మీయ సమ్మేళనముకు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సర్పంచ్ స్వప్న శశికుమార్ తెలిపారు. బూసరెడ్డి పల్లి లో శనివారం మాట్లాడుతూ మునిపల్లి మండల కేంద్రంలో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం అందరు కలిసిమెలసి ఉండాలన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి శివకుమార్, ఉప సర్పంచ్ జి రమేష్, మైనార్టీ మండల నాయకుడు హాపిజ్, గ్రామ అధ్యక్షుడు నరసింహారెడ్డి, వార్డ్ సభ్యులు,గ్రామ పెద్దలు,యువకులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో జిల్లా స్థాయి క్రీడలు

- ఎంపీడీవో సుమతి

నవతెలంగాణ-జహీరాబాద్

గ్రామ స్థాయిలో నిర్వహించిన క్రీడలలో జిల్లా స్థాయికు ఎంపికైన సీఎం కప్ క్రీడాకారులు ఈ నెల 22 నుండి 24 వరకు జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో నిర్వహించే జిల్లా క్రీడల పోటీల్లో పాల్గొని తమ సత్తాను చాటాలని ఎంపీడీవో సుమతి అన్నారు. జిల్లా స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు జహీరాబాద్ నుండి జిల్లా కేంద్రానికి తరలించేందుకు శనివారం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బస్సులో ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు క్రీడాకారులు పంచాయతీ కార్యదర్శులు వెళ్లాల్సి ఉంటుందని అన్నారు. 22 న ఉదయం సంగారెడ్డి లోని ఐబి గెస్ట్ హౌస్ నుండి క్రీడా ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది ఈ ర్యాలీలో మంత్రి హరీష్ రావు పాల్గొనుచున్నారని తెలిపారు.

షీటీమ్‌పై అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-నారాయణఖేడ్



నారాయణీ షాపింగ్ మాల్‌లో శనివారం షి టీమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీ టీమ్ ఇంఛార్జి మొగులయ్య, హెడ్ కానిస్టేబుల్ మారుతి, హరి మహిళలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పట్టణ షి టీమ్ అధికారులు మరియు షాపింగ్ మాల్ యాజమాన్యం వినియోగదారులు మహిళలు పాల్గొన్నారు.

క్లిష్టమైన ఓటరు జాబితా తయారీకి బీఎల్ఓ సహకరించాలి

- ఆర్డీవో రమేష్ బాబు

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన ఓటర్ లిస్ట్ తయారీకి ఏ విధమైన ఆటంకాలు లేకుండా పూర్తిస్థాయిలో విచారణ జరిపి క్లిష్టమైన జాబితాను తయారు చేయాలని ఆర్డీవో రమేష్ బాబు అన్నారు. శనివారం పట్టణంలోని షడ్కర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గస్థాయి బూత్ లెవెల్ అధికారుల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నికలకు ఇంకా సమయం ఉంది కనుక ఇప్పటి నుండే అధికారులు అందరూ పకడ్బందీగా విచారణ జరిపి ఓటర్ లిస్ట్ తయారు చేయాలని అన్నారు. నూతన ఓటర్ల చేర్పు తో పాటు చనిపోయిన వారి, వివాహాలై ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయినటువంటి వారి పేర్ల తొలగింపు నియోజకవర్గం నుండి ఇతర రాష్ట్రాలకు ఇతర నియోజకవర్గాలకు స్థానాచలంపై వెళ్లినటువంటి వారి ఓట్లను తొలగించడం లాంటి కార్యక్రమాలు చేపట్టేటప్పుడు సదరు ఇంటి యజమాని వద్దకు వెళ్లి పూర్తి వివరాలు సేకరించిన అనంతరమే ఓటర్ లిస్ట్ నుండి పేర్లను తొలగించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల కమిషన్ కనుసన్నల్లో ఓటర్ల చేర్పుకు వచ్చినటువంటి దరఖాస్తులను ప్రత్యేకంగా పరిశీలించడం జరుగుతుందని అన్నారు . ఒకే ఇంట్లో ఆరు ఓట్ల కంటే అధికంగా ఉంటే బూతుల అధికారులు ఆ ఇంటికి వెళ్లి పరిశీలించాలని ఆదేశించారు. ఎవరైనా లిస్టులో పేరు లేదని ఫిర్యాదు చేస్తే బూత్ లెవెల్ అధికారులపై పర్యవేక్షకులపై చర్యలు ఉంటాయని అన్నారు. ఇందుకోసం బూత్ లెవెల్ అధికారులు తమ తమ బూట్ల పరిధిలో వివిధ పార్టీల నాయకులతో సమన్వయపరచుకొని పకడ్బందీగా ఓటరు





జాబితాలు తయారు చేయాలని ఆదేశించారు .ఇప్పటికే పలు దఫాలుగా వివిధ స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగింది శిక్షణ పొందినటువంటి అధికారులు తమ తమ బూతు స్థాయిలో వారి యొక్క శిక్షణ నైపుణ్యాన్ని కనపర్చాలని అన్నారు. ఈ సమావేశానికి జహీరాబాద్ తాసిల్దార్ స్వామి అధ్యక్షత వహించగా మొగుడంపల్లి నాల్కల్ ఝరాసంగం కోహీర్ మండలాల తహసిల్దారులు శ్రీనివాసరావు, మునీర్ ,విజయ్ కుమార్, ప్రేమ్ కుమార్ ఎన్నికల డిప్యూటీ తాసిల్దార్ మల్లికార్జున్ సుభాష్ రెడ్డి, సిద్ధారెడ్డి వివిధ పార్టీల నాయకులు రామచందర్ అత్తర్ అహ్మద్ సుభాష్ రెడ్డి మహమ్మద్ సలీం నసీర్ సుధీర్ బండారి తదితరులు పాల్గొన్నారు.

రాళ్లకత్వ ఉప సర్పంచ్ కాంగ్రెస్‌కు రాజీనామా

నవతెలంగాణ-జిన్నారం



జిన్నారం మండలం రాళ్లకత్వ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ వీరబోయిన గణేష్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు త్వరలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎన్ఎంఆర్ యువసేనలో చేరనున్నట్లు ఎన్ ఎమ్ ఆర్ వర్గాలు శనివారం ప్రకటించాయి.

చిట్కుల్ రోడ్డు ప్రమాద బాధితులకు అండగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

నవతెలంగాణ-పటాన్ చెరు



ఇటీవల పటాన్ చెరు మండలం రుద్రారం సమీపం లో జరిగిన రోడ్డు ప్రమాదం లో తీవ్ర గాయాల పాలై వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న చిట్కుల్ గ్రామానికి చెందిన పలువురు బాధితులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అండగా నిలిచారు. వివిధ ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న బుచ్చయ్య, రామయ్య, దుర్గయ్య, లింగయ్య, గోపాల్, నిఖిల్, స్వరూప, భారతమ్మ అమృత, లింగయ్య, లలిత తదితరులకు నాలుగు లక్షల రూ పాయల ఆర్థిక సాయం అందించారు.ఈ మేరకు పటాన్ చెరు మాజీ ఎంపీపీ శ్రీ శైలం యాదవ్, గ్రామ ఉపసర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డిలు స్వయంగా ఆస్పత్రులకు వెళ్లి, బాధితులను పరామర్శించి ఆర్థిక సాయం అందించి, భరోసా ఇచ్చారు. ఎ మ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో పాటు ప్రభుత్వపరంగా పూర్తిస్థాయిలో ఆదుకుంటామని ఈ సందర్భంగా బాధితులకు భరోసనిచ్చారు.

నకిలీ విత్తనాలు, మందులు తయారీదారులపై పీడీయాక్ట్ నమోదు చేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రాజయ్య

నవతెలంగాణ-సంగారెడ్డి

నకిలీ విత్తనాలు, మందులు తయారీ దారులపై పీడీయాక్ట్ నమోదు చేయాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కే.రాజయ్య అన్నారు. శనివారం రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం సంగారెడ్డి లో కేవల్ కిషన్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కే.రాజయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ప్రభుత్వం నకిలి విత్తనాల తయారీదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్తున్నా కంటితుడుపు చర్యలు తీసుకుంటోందన్నారు. సంగారెడ్డి జిల్లాలోని సదాశివపేట అతిపెద్ద మార్కెట్ ప్రాంతంలో ఆత్మకూరు విలేజ్ లో 85 లక్షల పైగా విలువ చేసే నకిలీ మందుల తయారీ ఒక్క డీలర్ దగ్గరనే నాలుగు గోదాము నిండా దొరికాయి అంటే జిల్లావ్యాప్తంగా, రాష్ట్రవ్యాప్తంగా ఎన్ని నకిలీ తయారు కేంద్రాలు ఉన్నాయో అర్థం అవుతుందన్నారు. మొన్న కేబినెట్ సమావేశం పెట్టిన తర్వాత వ్యవసాయ అధికారులు, పోలీసు వారు స్పందించారు మరి ప్రతి సంవత్సరం ఈ డీలర్ల తో వ్యవసాయ అధికారులు కుమ్మక్కై నకిలీ మందుల విత్తనాల తయారీ ద్వారా వందల ఎకరాల్లో పంట నష్టపోయినటువంటి రైతు కుటుంబాలను ఎవరు ఆదుకుంటారని ప్రశ్నించారు. గతంలో సదాశివపేట మండలంలో రైతు సంఘం ఆధ్వర్యంలో నకిలీ విత్తనాలపై నష్టపోయిన రైతుల ఆదుకోవాలని అనేకమార్లు ధర్నాలు పోరాటాలు చేసి డీలర్ల పై కేసులు పెట్టిన ఇప్పటివరకు రైతులకు ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం చెల్లించలేదని అన్నారు. అధికారులు తగిన చర్యలు తీసుకోకుంటే జిల్లా వ్యాప్తంగా తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు యాదవ రెడ్డి, నాయకులు శ్రీనివాస్, అశోక్ ,వెంకటేష్, లక్ష్మయ్య, నర్సింలు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



క్రిస్టియన్ ఎమ్మెల్సీగా గోనే సోలోమన్ రాజుకు అవకాశం కల్పించాలి

- ఆందోల్ క్రిస్టియన్ ఫాస్టర్స్ అసోసియేషన్ యూనియన్ డిమాండ్

నవతెలంగాణ-వట్ పల్లి



క్రైస్తవుల సంక్షేమం కోసం నిత్యము శ్రమిస్తున్న గోనే సొలోమోన్ రాజుకు క్రిస్టియన్ ఎమ్మెల్సీగా టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు అవకాశం కల్పించాలని ఆందోల్ నియోజకవర్గం ఫాస్టర్ అసోసియేషన్ యూనియన్ అధ్యక్షులు బి విజయ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారము మండల కేంద్రంలో ప్రేయర్ టవర్ మందిరములో నిర్వహించిన పాస్టర్స్ అసోసియేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నో సంవత్సరాలుగా ఆయా వర్గాలకు చెందిన వ్యక్తులకు ఎమ్మెల్సీగా అవకాశాలు టిఆర్ఎస్ ప్రభుత్వం కల్పించిన విధంగానే క్రైస్తవుల తరపున అహర్ని ఆశలకు పాటుపడుతున్న గోనె సొలోమోన్ రాజుకు క్రిస్టియన్ ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే రాజకీయపరంగా క్రైస్తవుల తరపున చట్టసభలలో క్రైస్తవుల సమస్యలపై మాట్లాడేందుకు అవకాశం ఉంటుందన్నారు. చాలా ఏండ్లుగా ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న క్రిస్టియన్ ఎమ్మెల్సీగా ఇంతవరకు ఎవరిని ఏ ప్రభుత్వం నియమించలేదు అన్నారు. ఇప్పుడైనా క్రిస్టియన్ ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన పాస్టర్లు పాల్గొన్నారు.

సంఘం శరణం గచ్ఛామి నాటక ప్రదర్శనను జయప్రదం చేయండి

- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్

నవతెలంగాణ-సంగారెడ్డి



భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి, మహనీయులు బాబాసా హెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర-లక్ష్యాలు-ఆశయా లుపై సంఘం శరణం గచ్ఛామి కళారూపక ప్రదర్శనలు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో మే 24, సంగారెడ్డి మండలం కల్పగూర్‌లో మే 25, మెదక్ జిల్లా పెద్ద శంకరంపేటలో మే 23న సాయంత్రం 6 గంటల నుంచి అభ్యుదయ ఆర్ట్ అకాడమీ హైదరాబాద్ వారు నిర్వహిస్తారని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్ కోరారు. శనివారం స్థానిక కెవిపిఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ ఇప్పటికే అనేక చోట్ల నాటకాన్ని ప్రదర్శించారని అద్భుతమైన ప్రజాస్పందన లభిస్తుందన్నారు. సామాజిక సంఘాలు ఉద్యోగులు విద్యార్థులు యువకులు మేధావులు అభ్యుదయవాదులు స్థానిక ప్రజానీకం కుటుంబ సభ్యులతో కలిసి చూడాలని విజ్ఞప్తి చేశారు. ప్రపంచంలోనే విశిష్టమైన దేశంగా భారతదేశం ఉండటానికి ప్రధాన కారణం మన యొక్క రాజ్యాంగం కుల మత బేదభావాలతో సంబంధం లేకుండా లౌకిక విధానాన్ని రాజ్యాంగం మనకు ప్రసాదించిందన్నారు. రాజ్యాంగం స్ఫూర్తికి నేడు తూట్లు పొడుస్తున్నారని, ప్రజల మధ్య సోదర భావాన్ని పెంపొందించవలసిన పాలకులే మత కొట్లాటలకు కారకులవుతున్నారని అన్నారు. ప్రకృతి సిద్ధమైన సహజ వనరులను పెద్దపెద్ద కార్పొరేట్లకు కట్టబెడుతున్నారు. ప్రశ్నించే గొంతులను తెగ నరుకుతున్నారు. అందుకే మనమంతా రాజ్యాంగ పరిరక్షణ కోసం,అంబేద్కర్ స్ఫూర్తిని మాటల్లోనే కాకుండా ఆచరణలో కొనసాగించడానికి ముందుకు కదలాలని దీని కోసమే చిరు ప్రయత్నం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర లక్ష్యాలు ఆశయాలు పై రూపొందిన "సంఘం శరణం గచ్ఛామి"నాటక ప్రదర్శన అని అన్నారు. సమయాన్ని మన కోసం కేటాయించుకుందాం. అందరం కలిసి చూద్దాం ఈ ప్రదర్శనలను జయప్రదం చేద్దామని అన్నారు. సమావేశంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు పి.అశోక్ నాయకులు శ్రీనివాస్, వెంకటేష్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL. DIST. MUNISIF:: SANGAREDDY DIST. AT SANGAREDDY
O.S.NO. 459 OF 2023

Between:
H.Venkatalakshmi and others :: Plaintiffs
And
All Concerned :: Defendants
To
All Concerned

My clients Smt.H.Venkatalakshmi along with her sister and two brothers filed the above said case to declare them as the legal heirs of late Hanchate Munuswamy Rao in connection with Plot bearing No.90 admeasuring 556 sq.yards, S.No.380 Phase-II, Sainathnagar Colony , Maddipally Village, Kandi Mandal, Sangareddy Dist. Anybody having any objection they can appear before the above said Hon'ble Court on **08-06-2023 at 10.30 a.m.** or else the case will be decided exparte in accordance with law.

(By Order of the Court)
B.Ravishankar,
Advocate.
Office No.305-C, Pancom Business Advocate Centre, Ameerpet X Roads, Hyd.-500073. Cell No.9849131453.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT: SANGAREDDY
O.S.NO. 307 OF 2023

BETWEEN:
Sri. Mangolla Ravikiran, ...Plaintiffs
AND
Smt. Mangolla Sumanjali and another ....Defendants.

NOTICE

To,
(D2) whom so may concerned

Whereas the Plaintiffs filed in the above Suit for Declaration of the plaintiffs as Legal heirs of Late. G. Bhagirtha against the Defendants over the suit schedule property. and said above O.S No. 307 of 2023. Is posted on 07-06-2023 at 10:30 am for your appearance is required. On the said date and time in above said Court, you have to appear either in person or through Advocate, if you fail to appear before above said court, in any reasons the O.S No. 307 of 2023 shall be decided on merits.

//BY ORDER OF THE COURT//
M. GOVARDHAN,
MOHAMMED ADIL,
G. RAKESH,
Advocates,
Sangareddy.

IN THE COURT OF HON'BLE M0TOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM XXV ADDITIONAL CHIEF JDGE CITI CIVIL COURT AT:HYDERABAD.
O.P.NO.176 OF 2019

BETWEEN:
Chedudoop Sridevi and Others. ....Petitioner
AND
Vutukuri Manikanta and Others. ..Respondents.

To,
1. Vutukuri Manikanta, S/o.Vutukuri Lakshmi Narayana, Occ:Employee/Owner Of Royal Enfiled Bearing No.TS 15 ES 3767, R/o.Plot No.270-3.Green Meadows near Sri Chaithanya School, Sangareddy Dist. R1

Please take Notice that the above OP is filed against you and others for grant of Compensassion the Hon'ble court posted above case on 21-6-2023.at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
M/s.P.Chandra Mouli,
Advocate
H.No.8-1-58/5, Bangaru Enclave, Karmanghat, Hyderabad

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT SANGAREDDY
SOP NO 1 OF 2023

BETWEEN :
Maragari Prameela & 4 Others. ...Petitioners.
AND
1. The Branch Manager
UCO BANK & another,
2. All concerned. ...Respondents

To,
All concerned.
Sir &madam,
Take notice that, the Petitioners filed the above OP for succession against you the all concerned and others the same is posted to 07-06-2023 for the appearance of you the all concerned with objection if any.
Therefore make it convenient to be present on 07-06-2023 at 10:30 A.M, before the hon'ble court, failing which the matter will be decided in your absence (Exparte against you), Hence this notice

(BY ORDER OF THE COURT)
M. Venkatalah
Advocate
RC Puram (T &M)
Sangareddy District
Cell : 9912277082

వీవోఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

నవతెలంగాణ-గుమ్మడిదల



గుమ్మడిదల మండల కేంద్రంలో వీవోఏల న్యాయమైన 9 డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శనివారం 34వ రోజు నిరవధిక సమ్మెలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎందరినో రెగ్యులరైజ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ వివోఏలము ఏం పాపం చేశామంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ప్రశ్నించారు. తమ పట్ల వెంటనే సానుకూలంగా స్పందిస్తూ తమరిని కూడా రెగ్యులరైజ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. కార్యక్రమంలో వివోఏలు తదితరులు పాల్గొన్నారు

చెరువుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్
- రూ.2.55 కోట్లతో సుందరీకరణ పనులు

నవతెలంగాణ-జోగిపేట




తెలంగాణ ప్రభుత్వం చెరువుల అభివృద్ధి కోసం ఎంతగానో కృషిచేస్తుందని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. శనివారం అందోలు పెద్ద చెరువు కట్టపై రూ 2.55 కోట్లతో చేపడుతున్న సుందరికరణ పనులను ఆయన ప్రారంభించారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చెరువు సుందరికరణ పనులను ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతుందని అన్నారు. అందోలు చెరువు సుందరికరణకు ప్రభుత్వం 2 కోట్ల 55 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసింది అని తెలిపారు.చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్ తో పాటు జిమ్ చిన్న పిల్లలకు ఆట వస్తువులతో పాటు చేరువుపై సుందరికరణ పనులు చేపడతామని తెలిపారు. అందోలు జోగిపేట మున్సిపల్ పరిధిలో కురుమ, ముదిరాజ్ పలు కుల సంఘాల భవనాలకు నిర్మాణాలకు రూ. 20 నుండి 30 లక్షల చొప్పున మంజూరైనట్టు తెలిపారు.పట్టణాల అభివృద్ధి కోసం నిధులు మంజూరైనట్టు తెలిపారు. అందోల్ స్థానిక దివంగత ఎమ్మెల్యే బసవ మానయ్య, స్వాతంత్ర సమరయోధులు పొట్టి శ్రీ రాములు, కమ్యూనిస్టు నేత మాగ్దుం మోహియొద్దీన్ విగ్రహాలను పట్టణంలో ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. వారు గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టారన్నారు. వారిని స్మరించుకుంటూ గొప్పగా విగ్రహాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, కమిషనర్ తిరుపతి, కౌన్సిలర్ గాజుల ధనలక్ష్మి అనిల్, మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణ, నాగభూషణం, కోఆప్షన్ నెంబర్ అల్లే శ్రీకాంత్, మాజీ కౌన్సిలర్లు తుపాకుల సునీల్,గాజుల నవీన్, పట్టణ అధ్యక్షుడు సార శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, కాజా పాషా, ఉలువల వెంకటేశం, అనిల్ రాజ్, నాగరాజు, గోపాల్, బిర్లా శంకర్, మహేష్ యాదవ్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

9వ సారి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న రాజ్‌కుమార్

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్‌లో గర్భిణులకు అత్యవసరంగా ఆపరేషన్ కోసం 9వ సారి రక్త దానం చేసి మానవత్వం చాటుకున్నారు కొండాపూర్ మండల అనంత సాగర్ గ్రామానికి చెందిన యువకుడు రాజ్ కుమార్. నారాయణ ఖేడ్ నియోజకవర్గం నాగల్గిద్దా తండాకు చెందిన మహిళా డెలివరీ కోసం సంగారెడ్డి ప్రభుత్వ అస్పత్రి లో చేరారు. రోగిని పరీక్షించిన వైద్యురాలు రోగి రక్తం తక్కువ ఉందని, రక్తం ఎక్కించాలని అన్నారు. దీంతో కుటుంబ సభ్యులు నరేష్ సంగారెడ్డి బ్లడ్ డోనార్స్ క్లబ్ నిర్వాహకుడు బంగారు కృష్ణను సంప్రదించారు. బంగారు కృష్ణ వెంటనే రాజ్ కుమార్ కి ఫోన్ చేసి రక్త దానం చేయాలని కోరారు. వెంటనే స్పందించిన రాజ్‌కుమార్ సంగారెడ్డి ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ కి చేరుకొని రక్త దానం చేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ ని అందరూ అభినందించారు.



మనోహరాబాద్ బీపీఎం సస్పెన్షన్

స్పందన



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్ : మనోహరాబాద్ పోస్ట్ ఆఫీస్‌లో డెలివరీ బాయ్ లేక ప్రజలు ఇబ్బందులు అనే శీర్షికన 'నవ తెలంగాణ' పత్రిక గురువారం వార్తను ప్రచురించింది దాంతో మనోహరాబాద్ పోస్ట్ ఆఫీస్ బీపీఎంగా విధులు నిర్వహిస్తున్న విశ్వాసి రెడ్డిపై సస్పెన్షన్ వేటు పడింది. పోస్ట్ ఆఫీస్ పరిధిలో 8 పంచాయతీలు ఉండగా గత మూడు నెలల నుంచి డెలివరీ బాయ్ లేక ఉత్తరాలు నోటీసులు పాస్పోర్టులు ఆధార్ కార్డులు ఎక్కడివక్కడే పోస్ట్ ఆఫీస్‌లో ఉండిపోయాయి ఈ విషయమై నష్టపోయిన బాధితులు పోస్ట్ ఆఫీస్ వద్ద ఆవేదన వ్యక్తం చేయగా 'నవ తెలంగాణ' పత్రిక వార్తను సేకరించి ప్రచురించింది. మెదక్ హెడ్ ఆఫీస్ నుంచి అధికారులు వచ్చి రెండు రోజులుగా విచారణ నిర్వహించి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విధులను నిర్లక్ష్యం వహించినట్టు గుర్తించిన అధికారులు విశ్వాస్ రెడ్డిని సస్పెండ్ చేస్తూ కాలాకల్ బీపీఎం శ్రీనివాస్‌కు అదనపు బాధ్యతలను అప్పగించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముగ్గురు పోస్ట్ మాన్ లను ఏర్పాటు చేసి ఉత్తరాలను, పైన పేర్కొన్న నోటీసులను ప్రజలకు అందించనున్నట్టు వారు తెలిపారు

పలు గ్రామాలలో కత్తి కార్తీక గౌడ్ విస్తృత పర్యటన



నవతెలంగాణ-నార్సింగి : కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తీక గౌడ్ నార్సింగి మండలంలో పలు గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. నర్సంపల్లి గ్రామంలో లాలం కూతురు పెళ్లికి ఆర్థిక సహాయం అందజేశారు. నర్సంపల్లి పెద్ద తాండాలో పర్యటిస్తూ పలువురు పేదలకు ఆర్థిక సహాయం అందజేస్తూ వారికి తాను, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని భరోసానిచ్చారు. దేశంలో, రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావడం ఖాయమన్నారు. అధికారంలో వచ్చిన వెంటనే ఇళ్ళ నిర్మాణానికి రూ.5 లక్షలు, రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ, రూ.5 వేల పెన్షన్, రూ.500 లకే గ్యాస్ సిలిండర్ అంద జేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి తోడుగా ఉండాలని కోరారు. అనంతరం నార్సింగి పట్టణ కేంద్రానికి చెందిన ఈరప్ప కృష్ణా గత సంవత్సరం కరెంట్ షాక్ తగిలి మృతి చెందగా విషయం తెలుసుకుని కృష్ణా కుటుంబ సభ్యుల ఆమె పరామర్శించారు. బియ్యం, నగదు సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు, పార్టీ పట్టణ అధ్యక్షుడు కుమ్మరి రవీందర్, యూత్ అధ్యక్షుడు అరవింద్ గౌడ్, సిద్దా గౌడ్, పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం వచ్చిన 24 గంటల్లోగా రైస్ మిల్లర్లు దించుకోవాలి

- కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీల కొరత లేకుండా చూసుకోవాలి
- జిల్లా అదనపు కలెక్టర్ రమేష్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్/నార్సింగి

కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యంతో వచ్చిన లారీలను రైస్ మిల్లర్లు హమాలీలను అధిక సంఖ్యలో పెట్టుకొని ధాన్యం వచ్చిన 24 గంటల్లోగా దించుకొని ట్రక్ షీట్ అందజేయాలని అదనపు కలెక్టర్ రమేష్ రైస్ మిల్లర్లకు సూచించారు. మనోహరాబాద్ మండలం దండుపల్లిలో, తూప్రాన్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను, తూప్రాన్‌లోని నవ దుర్గ రైస్ మిల్, సాయినాథ్ రైస్ మిల్, వీరభద్ర రైస్ మిల్, మాసాయిపేటలోని వెంకట సాయి రైస్ మిల్, నార్సింగి మండలంలోని శ్రీ తిరుమల రైస్ మిల్, న్యూ తిరుమల రైస్ మిల్, భాగ్య లక్ష్మి రైస్ మిల్, హనుమాన్ రైస్ మిల్, సప్తగిరి రైస్ మిల్లులను జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్‌తో కలిసి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ అకాలవర్షాలతో ధాన్యం సేకరణలో కాస్త ఇబ్బందులు ఎదురైనా ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా ఉన్నందున రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేశామన్నారు. కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి ట్యాగింగ్ చేసిన మిల్లులకు తరలించాలని కేంద్రం నిర్వాహకులను ఆదేశించామన్నారు. రైస్ మిల్లర్లు హమాలీలను ఎక్కువగా పెట్టుకొని లారీలు వచ్చిన 24 గంటలలోగా ధాన్యం దించుకోవాలన్నారు. ఎట్టిపరిస్థితులలో మిల్లుల వద్ద లారీలు వేచి ఉండరాదని స్పష్టం చేశారు. అకాల వర్షాలవల్ల ధాన్యం కాస్త చెడిపోయిన, తాళ్లు ఉన్నా రైతుల పరిస్థితులను అర్థం చేసుకొని ప్రభుత్వం





ఆదేశాల మేరకు ధాన్యాల్లో ఎటువంటి కోత విధించరాదని మిల్లర్లకు స్పష్టం చేశారు. భారత ఆహార సంస్థకు పెండింగ్ ఉన్న సి.ఎం. ఆర్. రైస్‌ను ఈ నెలాఖరు వరకు అందించేందుకు గడువు ఉన్నందున, లక్ష్యం మేరకు రోజు 3 ఏ.సి.కే.ల చొప్పున ధాన్యాన్ని సనత్ నగర్‌లోని ఎఫ్.సి.ఐ.కి తరలించాలని మిల్లర్లకు సూచించారు. ఈ సందర్భంగా గన్ని సంచులపై స్టెన్సిల్స్ వేస్తున్న (ముద్ర) పనులను పరిశీలిస్తూ జాగ్రత్తగా అన్ని అక్షరాలూ పడేలా వేయాలన్నారు. ధాన్యం భద్రపర్చుటకు స్థలాభావం కొరత లేదని అందుకు తగిన ఏర్పాట్లు చేశామన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా ప్రతి రోజు ధాన్యం సేకరణ ప్రక్రియపై మానిటరింగ్ చేస్తున్నామని, గోనె సంచులు, లారీల సమస్యలు ఉత్పన్నం కాకుండా పర్యవేక్షిస్తున్నామన్నారు.

తేడాలు గమనిస్తే కంట్రోల్ రూంకు ఫిర్యాదు చేయాలి

కొనుగోలు కేంద్రాలలో లేదా వే బ్రిడ్జ్ కాంటాలలో తూకంలో ఎటువంటి తేడాలు గమనించినా కంట్రోల్ రూమ్ 08452-223360, 98805915768 నెంబర్లకు ఫిర్యాదు చేసిన వెంటనే తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 407 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 25,319 మంది రైతుల నుంచి 218.16 కోట్ల విలువ గల 1,05,901 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 9,976 మంది రైతుల ఖాతాలో 77.21 కోట్లు వేశామని, టాబ్ ఎంట్రీ కూడా వేగవంతంగా జరుగుతున్నదని త్వరలో మిగతా రైతులకు ధాన్యం కొనుగోలు డబ్బులు వేస్తామని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు బిక్షపతి, జ్ఞానజ్యోతి, మాలతి, సత్యనారాయణ, కేంద్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

సంఘం శరణం గచ్చామి నాటక నృత్య రూపకం విజయం వంతం చేయాలి



కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి టెంకటి సంగమేశ్వర్

నవతెలంగాణ-పెద్దశంకరంపేట

పేట ప్రజా సంఘాల కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర సంఘం శరణం గచ్చామి నాటిక కరపత్రాన్ని అంబేద్కర్ యువజన సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బోధనలు ఆధారంగా రూపొందించబడిన అద్భుతమైన దృశ్య కావ్యం అంబేద్కర్ నాటిక అన్నారు. హైదరాబాద్‌లోని అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారు ఈ నెల 25వ తేదిన సాయంత్రం 5.30 గంటలకు మండల కేంద్రంలో ప్రదర్శించనున్నారని తెలిపారు. సామాజిక సంఘాలు ఉద్యోగులు విద్యార్థులు మేధావులు అభ్యుదయవాదులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మాజీ గౌరవ అధ్యక్షులు నిరుడి విజయ్ కుమార్ , మాజీ అధ్యక్షులు దుర్గయ్య నాయకులు సాయిలు సురేష్ నాందేడ్ లక్ష్మణ్ పరువయ్య కేవిపిఎస్ జిల్లా కోశాధికారి ఏ తుకారం, అరుణ్, శేషు, పవన్, నాయకులు బాలరాజ్, సాయిలు, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ ప్రారంభం

నవతెలంగాణ-వెల్దుర్తి



మండల కేంద్రంలో రాయరావ్ సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 10వ తరగతి పాస్ అయిన విద్యార్థులందరికీ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు శనివారం తెలిపారు. కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సిఇసి తెలుగు మీడియంలో ప్రవేశాల ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు. అడ్మిషన్లు తీసుకోవలసిన విద్యార్థులు కళాశాలకు నేరుగా సంప్రదించి అడ్మిషన్ చేసుకోగలరని అన్నారు. కళాశాలలో ఉచిత విద్య టెస్ట్ బుక్స్ ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు విశాలమైన ఆటస్థలం సైన్స్ విద్యార్థులకు విశాలమైన ప్రయోగశాల ఉంటుందన్నారు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులకు స్కాలర్షిప్ అవకాశం ఉందన్నారు. వివరాల కోసం మదన్మోహన్, నర్సింలు స్వామి మహేష్ గౌడ్, శ్యామ్‌లను సంప్రదించాలన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

నవ తెలంగాణ-నర్సాపూర్



పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శనివారం శ్రీ నూతన గౌడ సంఘం ఆధ్వర్యంలో మెమోంటోలు అందజేసి సన్మానం చేశారు. శివంపేట గ్రామానికి చెందిన పత్రాల లావణ్య, నర్సాపూర్ పట్టణానికి చెందిన శ్రీజలు పదవ తరగతి పరీక్షల్లో 100% మార్కులు సాధించడంతో శనివారం నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింత కుంట జల హనుమాన్ దేవాలయం వద్ద విద్యార్థులను శ్రీ నూతన గౌడ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు పత్రాల యాదవ్ గౌడ్ ,సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, మెదక్ జిల్లా ఇన్చార్జి సుధీర్ కుమార్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు గోవర్ధన్ గౌడ్ ,శ్రీనివాస్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ నాగేష్ గౌడ్, జిల్లా నాయకులు రామకృష్ణ గౌడ్, రాజ గౌడ్ ,ప్రభు గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు అశోక్ గౌడ్, తదితరులు ఉన్నారు.

లైసెన్స్ డీలర్ నుంచే విత్తనాలు కొనాలి


నవతెలంగాణ-నార్సింగి



వ్యవసాయ శాఖ గుర్తించిన లైసెన్స్ డీలరు నుంచి మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని వ్యవసాయ అధికారి యాదగిరి సూచించారు. మండల కేంద్రంలో గల రైతు వేదికలో పోలీస్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శనివారం నకిలీ విత్తనాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి యాదగిరి మాట్లాడుతూ యాసంగిలో పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో అమ్మి వానాకాలం పంటలకు సమాయత్తం అవుతున్న తరుణంలో రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు. గ్రామాలలో లైసెన్స్ లేకుండా ఎవరైనా విత్తనాలు తక్కువ ధరకుగాని, కల్తీ విత్తనాలు అమ్మినట్లయితే వ్యవసాయ కార్యాలయంలో సమాచారం ఇవ్వాలన్నారు. లైసెన్స్ లేని వారి వద్ద విత్తనాలు కొని రైతులు మోసపోకూడదని తెలిపారు. రైతులు తీసుకున్నటువంటి విత్తన బ్యాగులకు బిల్లులు తీసుకుని వాటిని పంటను కోసి అమ్ముకునే వరకు భద్రపరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు వసంత సుగుణ , మండల వ్యవసాయ అధికారి యాదగిరి , పోలీస్ సబ్ఇన్స్పెక్టర్ నరసింహ , వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభన , విత్తన డీలర్లు,రైతులు పాల్గొన్నారు.

జిలుగు విత్తనాల పంపిణీ


నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోని ఆగ్రోస్ సేవా కేంద్రంలో శనివారం జీలుగు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి సతీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వర్షాకాలంలో వేసే పంటలకు అనుగుణంగా దిగుబడి కొరకై ముందస్తుగా జనుము జీలుగును రైతులకు సబ్సిడీ ద్వారా అందజేస్తున్నామన్నారు. జిలుగు జనుము సాగు చేయడం వల్ల అనేక లాభాలు ఉన్నాయన్నారు. భూసారం పెరుగుతుందని భూమి చౌడు తగ్గుతుందన్నారు. రైతులందరూ పట్టా పాసుబుక్ తీసుకువచ్చి సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్, గ్రామ సర్పంచ్ అనూష, సొసైటీ చైర్మన్ బాపురెడ్డి, రైతుబంధు కోఆర్డినేటర్ చంద్రయ్య, వడ్ల శ్రీనివాస్, ఏఈఓ లుకావేరి, శ్రీలత, సొసైటీ డైరెక్టర్ కిష్టారెడ్డి, షాప్ నిర్వాహకులు రంజిత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గరుగుల శ్రీనివాస్, జాలశ్రీకాంత్, లక్ష్మీ నర్సింలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మ దేవి వార్షికోత్సవ వాల్‌పోస్టర్లు విడుదల

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ పట్టణ సమీపంలోని శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవి 12వ వార్షికోత్సవ వాల్ వాల్ పోస్టర్లను గౌడ కులస్తులు శనివారం రేణుకా ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో విడుదల చేశారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు మాట్లాడుతూ ఈనెల 24, 25తేదీల్లో జరిగే రేణుకా ఎల్లమ్మ దేవి ఉత్సవాలలో భాగంగా మొదటిరోజు విగ్నేశ్వర పూజ, రెండవ రోజు చండీ హవనం, సామూహిక కుంకుమార్చనలు. పూర్ణా హుతి, ఆదేరోజు సాయంత్రం అమ్మవారికి బోనాలు ఊరేగింపు తదితర కార్యక్ర మాలు ఉంటాయని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు అశోక్ గౌడ్, సత్యం గౌడ్, వెంకటేశం గౌడ్, అనిల్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ ,సుభాష్ గౌడ్, రమేష్ గౌడ్, చిన్న రమేష్ గౌడ్, సత్యం గౌడ్, నాగరాజు గౌడ్, వెంకట్ నాగేందర్ గౌడ్, యాద గౌడ్, రామకృష్ణ గౌడ్, కృష్ణ గౌడ్, రాకేష్ గౌడ్, ఆంజనేయులు గౌడ్ ఉన్నారు.

అకారణంగా రేకుల షెడ్డును కూల్చివేశారు



నవతెలంగాణ-నర్సాపూర్

అకారణంగా తమ రేకుల షెడ్డును కూల్చి వేశారని నర్సాపూర్ మండల పరిధిలోని తుల్జారాంపేట్ తండాకు చెందిన బాధితులు విఠల్, రాములు, లక్ష్మణ్, భాబ్యా నాయక్‌లు అన్నారు. గత 20 సంవత్సరాల క్రితం ప్రభుత్వం తమకు సర్వే నెంబరు 13లో 26 గుంటల అసైన్మెంట్ భూమిని కేటాయిస్తూ పట్టా సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందన్నారు. అయితే అందులో తాము ఇల్లు నిర్మించుకున్నామన్నారు. కాగా శనివారం ఉదయం తమ తండా కు చెందిన రెడ్యానాయక్ అతని కుమారులు అకారణంగా తమకు సంబంధించిన భూమి అంటూ రేకుల షెడ్డును కూల్చి వేశారన్నారు .ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

ప్రయాణికులకు నమ్మకం కలిగించే బాధ్యత ఆటో డ్రైవర్లదే

జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

నవ తెలంగాణ-మెదక్ టౌన్

జిల్లాలో ప్రతి ఆటోకి మై ఆటో ఈజ్ సేఫ్ అనే క్యూఆర్ కోడ్ ఉన్న స్టిక్కర్‌ను ఏర్పాటు చేసుకోవాలని, ఆటోలో సురక్షితంగా ప్రయనిస్తున్నామనే నమ్మకం ప్రయాణికులకు కల్పించాల్సిన బాధ్యత డ్రైవర్లపై ఉందని ఎస్పీ రోహిణి ప్రియదర్శిని తెలిపారు. శనివారం అవుసులపల్లి వద్ద నూతన పోలీస్ గ్రౌండ్‌లో మై ఆటో ఈజ్ సేఫ్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణికుల సురక్షిత, భద్రత కోసం ఈ కార్యాక్రమాన్ని ప్రారంబించామన్నారు. జిల్లాలో ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ తమ ఆటోకి పోలీస్ వారు అందించే మై ఆటో ఈజ్ సేఫ్ అనే క్యూఆర్ కోడ్ ఉన్న స్టిక్కర్‌ను డ్రైవర్ వెనుక సీట్‌కు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మెదక్ పట్టణ, మెదక్ రూరల్ సిఐ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు పోలీస్‌లు అందించే మై ఆటో ఈజ్ సేఫ్ అనే క్యూఆర్ కోడ్ ఉన్న స్టిక్కర్‌లను ఆటోలకు ఏర్పాటు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో అందరికి స్మార్ట్ ఫోన్‌లు ఉన్నాయని క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయగానే లింక్ వస్తుందని ఆ లింక్‌ను క్లిక్ చేయగా కంప్లైంట్స్, ఎమర్జెన్సీ, స్టేటస్, ఆటో డీటెయిల్స్ అనే ఆప్షన్లు వస్తాయని ఆటోలో ప్రయాణిస్తున్న మహిళలు, ప్రయాణికులు ఆపదలో ఉన్నామని భావించినప్పుడు ఎమర్జెన్సీ ఆప్షన్‌ను క్లిక్ చేయగా



డయల్-100, డిస్ట్రిక్ట్ పోలీస్ నంబర్‌లు వస్తాయన్నారు. వాటిని డయల్ చేయడం ద్వారా పోలీస్ సహాయం పొందవచ్చని తెలిపారు. అంతే కాకుండా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా ఆటో మొత్తం వివరాలు ఫోన్ లో నిక్షిప్తం అవుతాయన్నారు. ఏమైనా నేరం జరిగిన ఛేదించేందుకు పోలీస్ వారికి సులభతరం అవుతుందన్నారు. ఆటో డ్రైవర్లు ఎవరు కూడా నేరాలలో పాలు పంచుకోవద్దని, నేరాలకు సహకరించవద్దన్నారు. ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. లైసెన్స్ లేని వారు పోలీసుల సహకారంతో లైసెన్స్‌లను పొందాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దన్నారు. డబ్బు ముఖ్యం కాదని ప్రయాణికుల ప్రాణాలే ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమలో సీఐలు సైదులు, విజయ్, వెంకటేశం, మోహన్ రెడ్డి, క్యూఆర్ కోడ్ ను స్కాన్ తయారీదారు రమేశ్ రెడ్డి, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో హార్వెస్టర్ దగ్ధం

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా దగ్ధమైన వరి కోత మిషన్

లూజ్ వైర్లపై పలుమార్లు విద్యుత్ అధికారులకు ఫిర్యాదులు చేసిన గ్రామ ప్రజలు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా వరి కోతకు వెళ్లిన హార్వెస్టర్ మిషన్ లూస్ వైర్లకు తగిలి దగ్ధమైంది ఈ సంఘటన మనోహరాబాద్ మండలం దండు పల్లి గ్రామంలో శనివారం జరిగింది. మనోహరబాద్ గ్రామానికి చెందిన వంగాల భూపాల్ రెడ్డికి వరి కోత మిషన్ ఉంది. కాగా దండుపల్లి గ్రామానికి చెందిన మరాఠా నరేందర్‌కు గల వ్యవసాయ పొలంలో వరి కోతకై తీసుకెళ్లారు. పొలంపై నుంచి వెళ్లిన విద్యుత్ హై టెన్షన్ వైర్లు సరైన పోలు లేక వైర్లు కిందకి వంగాయి. వరి కోత హార్వెస్టర్ మిషన్ డ్రైవర్ జాగ్రత్త పడుతూ కోతలు మొదలు పెట్టినప్పటికీ ప్రమాదవశాత్తు విద్యుత్ లూజ్ వైర్లు హార్వెస్టర్కు తగిలాయి. దాంతో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో డ్రైవర్ చాకచక్యంగా తప్పించుకోవడంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. పెద్ద ఎత్తున చెలరేగిన మంటలతో హార్వెస్టర్ యంత్రం పూర్తిగా దగ్ధమైంది. దండుపల్లి గ్రామంలో వ్యవసాయ



పొలాల వద్ద విద్యుత్ లూజ్ వైర్లు ఉన్నట్టు పలుమార్లు విద్యుత్ అధికారుల దృష్టికి నాయకులు పంజా బిక్షపతి ఉపసర్పంచ్ మహేందర్ గౌడ్‌లు రైతులు అనేకమార్లు ఫిర్యాదులు చేసినట్టు తెలిపారు. గతంలో కూడా మంత్రి హరీష్ రావు గ్రామానికి వచ్చిన సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో మంత్రి హరీష్ రావు విద్యుత్ సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని లూస్ వైర్లను తొలగించాలంటూ ఆదేశాలు కూడా జారీ చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల శనివారం హార్వెస్టర్ దగ్ధమైంది. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు వ్యవసాయ పొలాల వద్ద ఉన్న లూజ్ వైర్ల సమస్యను తీర్చాలంటూ రైతులు కోరుతున్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా పెద్ద ప్రమాదం తప్పినట్టయింది.

వృద్ధులకు రక్షణగా వెబ్ పోర్టల్

నవతెలంగాణ-మెదక్ రూరల్

వయోవృద్ధుల పోషణ, సంరక్షణ బాధ్యతలు చూసుకోని పిల్లలపై ఫిర్యాదు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక వెబ్‌పోర్టల్ ఏర్పాటు చేసిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. శనివారం తన ఛాంబర్ లో వయోవృద్ధుల పోషణ ఫిర్యాదుల వెబ్ పోర్టల్‌ను జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి బ్రహ్మాజీతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని కూడా ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను పెంచి పెద్ద చేసి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను కొందరు పిల్లలు నిర్లక్ష్యం చేస్తూ వృద్ధాప్యంలో పోషణ చూడడం లేదన్నారు. వారికి సామాజిక భద్రత, ఆరోగ్య పరిరక్షణకై ప్రభుత్వం 2007లో తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ సంక్షేమ చట్టాన్ని తెచ్చిందన్నారు. ఈ చట్టం పట్ల మారుమూల ప్రాంతాలలో నివసిస్తున్న వయోవృద్ధులకు సైతం అవగాహన కలిగించాలన్నారు. పిల్లల నిరాదరణకు గురైన వృద్ధులు సీనియర్ సిటిజన్



మెయింటెనెన్స్ కేసెస్ మానిటరింగ్ సిస్టం వెబ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందులో నమోదైన ఫిర్యాదులు ఈ మోడలింగ్ సిస్టమ్ ద్వారా సత్వర న్యాయం చేయడం జరుగుతుందన్నారు. అప్పిలేట్ ట్రిబ్యునల్ కలెక్టర్‌కు కూడా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఫిర్యాదుల నమోదులో ఇబ్బందులుంటే 14567 హెల్ప్ లైన్‌ను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ రెస్పాన్స్ ఆఫీసర్ నరేష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సూచించారు. శనివారం పెద్దశంకరంపేటలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో జొన్నల కొనుగోలు కేంద్రంతో పాటు బుజరాన్‌పల్లిలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, పిఎస్ఎస్



చైర్మన్ సిద్ధ సంజీవరెడ్డి, సర్పంచులు కుంట్ల రాములు, నరేష్, బూదెమ్మ, వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్ రైతుబంధు అధ్యక్షులు సురేష్ గౌడ్, ఎంపీటీసీలు వీణ సుభాష్ గౌడ్, స్వప్న రాజేశ్వరరావు, నాయకులు మాణిక్ రెడ్డి, రవీందర్, అంజయ్య, శంకర్ గౌడ్, పున్నయ్య, పిఎసిఎస్ సీఈవో రవీందర్ ఏటీఎం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వివాహానికి జెడ్పీటీసీ ఆర్థిక సాయం

నవతెలంగాణ-నర్సాపూర్



మండల కేంద్రమైన శివంపేట గ్రామానికి చెందిన లక్ష్మీ నరసింహులు దంపతుల కుమారుడు నాగరాజు వివాహానికి. శనివారం శివంపేట జెడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా తన వంతు సహాయంగా పదివేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ రాజపేట పద్మా వెంకటేష్ , దంతాన్పల్లి సర్పంచ్ దుర్గేష్, వార్డు సభ్యులు పోచ గౌడ్, వంజరి కొండల్ తదితరులు ఉన్నారు.

జర్నలిస్టులపై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

నవతెలంగాణ-పాపన్నపేట



విధి నిర్వహణలో భాగంగా సమాచార సేకరణకు వెళ్లిన జర్నలిస్టులపై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని టీయూడబ్ల్యూజె దాడుల వ్యతిరేక కమిటీ రాష్ట్ర సభ్యులు మిన్పూర్ శ్రీనివాస్, యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యులు సుమన్‌లు కోరారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ వార్త కవరేజ్‌కి వెళ్ళిన పాత్రికేయులు ఏబీఎన్ రిపోర్టర్ శశి, హెచ్ఎంటీవీ ప్రతినిధి రత్న కుమారులపై వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డిలపై దాడి చేయడమే కాకుండా ఏబీఎన్ వాహనాన్ని హెచ్ఎంటి కెమెరాలను ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రజల సాక్షిగా జర్నలిస్టులను రక్తం కారేలా కొట్టడం వైసిపి గుండాయిజానికి నిదర్శనమన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డి అనుచరులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. రాష్ట్రంలో ఏ పాత్రికేయునికి అన్యాయం జరిగిన యూనియన్ అండగా ఉంటుందన్నారు. దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఎన్ఎంఎంఎస్‌కు ముగ్గురు విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్ : నేషనల్ మెయిన్స్ కం మెరిట్ స్కాలర్షిప్‌కు పెద్ద శంకరంపేటలోని మోడల్ స్కూల్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ విఠల్ నాయక్ శనివారం తెలిపారు. పాఠశాలకు చెందిన కె వర్షిక, జి సాహితీ, కే సాహితీలు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ప్రత్యేక అధికారి

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిదిలోని పలు గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేకాధికారి సాయిబాబా, డీఎల్పిఓ రాజేంద్రప్రసాద్‌లు శనివారం సందిర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వ లేకుండా చూడాలని, రైతులు కొనుగోలు కేంద్రాల వద్దకు వరి ధాన్యాన్ని తీసుకు వచ్చేటప్పుడు నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. అలాగే నిజాంపేటలోని ఐకెపి గోదాంను సందర్శించి ట్రాక్టర్లలో నిల్వ ఉన్న ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం నిజాంపేట గ్రామంలో స్పెషల్ డ్రైవ్ శానిటేషన్‌లో భాగంగా పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ ప్రభాకర్, వ్యవసాయాధికారి సతీష్, ఇంచార్జ్ ఎంపీఓ వెంకట నర్సింహ్మారెడ్డి, చల్మెడ గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు శ్రీలత, కావేరి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ అధ్యక్షతన ఆరోగ్య సమితి కమిటీ సమావేశం

నవతెలంగాణ-నార్సింగి



నార్సింగి మండలం కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఎంపీపీ చిన్నం సబితా రవీందర్ ఆధ్వర్యంలో ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ రవికుమార్, సిబ్బంది, కమిటీ సభ్యుల సమక్షంలో ఆసుపత్రి అభివృద్ధి కొరకు పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ ఆసుపత్రిలో కరెంటు సమస్య లేకుండా ఇన్వర్టర్ ఉందని, ఆన్లైన్ పనుల కోసం కంప్యూటర్ అవసరం ఉందన్నారు. సిబ్బందితో ల్యాబ్‌లో టెస్టులు పెంచడం, ఆసుపత్రిలో డెలివరీలు చేయడం, ఓపి సేవలను పెంచడంపై చర్చించారు. ప్రతినెల మూడవ శనివారం పీహెచ్సీ, సబ్ సెంటర్లలో జన ఆరోగ్య శ్రీ కమిటీ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సత్యనారాయణ, సేరిపల్లి గ్రామ సర్పంచ్ మల్లేశం, తహసీల్దార్ సత్యనారాయణ, అలకానంద, ఆసుపత్రి సిబ్బంది కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఫిషర్మన్ మండల అధ్యక్షుడిగా గుర్రాల సుధాకర్

నవతెలంగాణ-నార్సింగి



కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయిన మత్స్య కార్మిక విభాగం మండల అధ్యక్షుడిగా నార్సింగి పట్టణ కేంద్రానికి చెందిన గుర్రాల సుధాకర్ ముదిరాజ్‌ను నియమించారు. ఈ మేరకు దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ చెరుకు శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని ఎల్లవేళలా కాపాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. మత్స్య కార్మిక విభాగ అభ్యున్నతికి తోడ్పడుతానని, మండలంలోని ప్రతి ఒక్క కార్మికుడికి అండగా ఉంటూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ గౌడ్, డీసీసీ నాయకులు యాదగిరి,నార్సింగి మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాచి స్వామి, ఎస్టి సెల్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పేదలకు అండగా కేసీఆర్



నవతెలంగాణ- గజ్వేల్

పేదలకు అండగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఉంటున్నారని గజ్వేల్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నేత, నాచారం టెంపుల్ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీష్ రావు కృషితో గజ్వేల్ అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని ఆయన చెప్పారు. రైతుబంధు, రైతు బీమా, ఆసరా పింఛన్, కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్, రైతులకు రుణ మాఫీ, కాకుండా పేదలకు ఇల్లు నిర్మించుకునేందుకు గృహలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. త్వరలో నాచారం దేవస్థానం అభివృద్ధికి నిధులు మంజూరే అవకాశం ఉందని ఆయన చెప్పారు.

వార్డులను పరిశుభ్రతగా ఉంచుకోవాలి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



పట్టణంలోని వార్డులను పరిశుభ్రతగా ఉంచుకోవాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలో 2,13 వార్డులలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ శానిటేషన్ సిబ్బందితో వీధులన్నీ శుభ్రపరచారు. కార్యక్రమంలో కమిషనర్ రాజమల్లయ్య , బోజు రమా రవీందర్, బొల్లి కల్పన శ్రీనివాస్ కౌన్సిలర్లు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవికుమార్, వార్డ్ ఆఫీసర్స్ కృష్ణ , శంకర్ ,సహదేవ్ వార్డ్ ఆఫీసర్లు, ఆర్పిలు శ్రీలత, యశోద , జవాన్లు సారయ్య, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

22న కేజీబీవీ, యూఆర్ఎస్ సిబ్బంది సమస్యల సాధన కోసం ధర్నా

నవతెలంగాణ -గజ్వేల్

కేజీబీవీ, యూఆర్ఎస్ స్కూళ్లలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని రెగ్యులర్ చేయాలని, వెంటనే బేసిక్ పే చెల్లించాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని తదితర డిమాండ్లతో టీఎస్‌యూ టీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 22 న ఉదయం 10 గంటల నుండి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ల వద్ద నిర్వహించే ధర్నాలో కేజీబీవీ, యూ ఆర్ ఎస్ సిబ్బంది పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు షేక్ వలి అహ్మద్, యాదగిరి పిలుపునిచ్చారు. అందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఎల్లమ్మ జాతరకు రావాలని ఈటెలకు ఆహ్వానం



నవతెలంగాణ-వర్గల్

మండలంలోని నెంటూర్ గ్రామంలో ఈ నెల 21 వ తేదీ నుంచి 23వ తేదీ వరకు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర నెంటూర్ గౌడసంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ జాతరకు హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌కు నెంటూర్ గ్రామ యువకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రంగు ప్రదీప్ గౌడ్, ఎర్రవెల్లి వెంకటేష్ గౌడ్, పాండు, మధు గౌడ్, ప్రవీణ్ గౌడ్, పవన్ గౌడ్, పాల్గొన్నారు.

గాగీల్లపూర్‌లో శ్రమదానం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామంలో సర్పంచ్ అన్నాడీ సత్యనారాయణ అధ్వర్యంలో శ్రమదానం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమంలో పాఠశాల నుండి రైతు వేదిక వరకు రోడ్డుకిరువైపుల చెత్తను తొలగించినట్టు సర్పంచ్ సత్యనారాయణ తెలిపారు. ఎంపీఓ విష్ణు వర్ధన్,ఎంపీటీసీ కొమిరే మల్లేశం,ఉప సర్పంచ్ బామండ్ల తిరుమల,పంచాయతీ కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్,పీల్డ్ అసిస్టెంట్ బుర్ర రాములు,ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ర్యాంకర్‌కు మంత్రి గిఫ్ట్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఇంటర్ ఫలితాల్లో జిల్లా ఫస్ట్ ర్యాంక్, స్టేట్ 7వ ర్యాంక్ సాధించిన ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థి అశ్వితను ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అభినందించారు. విద్యార్థి అశ్విత పై చదువుల నిమిత్తం మంత్రి ని ల్యాప్టాప్ అడగడంతో శనివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో విద్యార్థికి అభినందనలు తెలిపి ల్యాప్ టాప్ అందజేశారు.

పెద్దమ్మ కల్యాణానికి రావాలని ఆహ్వానం



నవతెలంగాణ-గజ్వేల్

పెద్దమ్మ కళ్యాణానికి రావాలని కొనపాక మండలం ఖమ్మం పల్లి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు శనివారం నాచారం టెంపుల్ మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరికి ఆహ్వాన పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమ్మ ఆలయ కళ్యాణోత్సవానికి హాజరవుతానని నిర్వాహకులకు తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

ఆయిల్ ఫామ్ పంట సాగు ఉపయోగకరం



నవతెలంగాణ-బెజ్జంకి

వరి పంటకు బదులుగా ఆయిల్ ఫామ్ పంట సాగు చేయడం ఉపయోగకరమని ఏఓ సంతోష్ సూచించారు. శనివారం మండల పరిధిలోని చీలాపూర్ గ్రామంలో ఆయిల్ ఫెడ్ క్షేత్ర సహాయకులు రాములు రైతులకు ఆయిల్ ఫామ్ పంట సాగుపై అవగాహన కల్పించారు.ఈ ఏడాది సుమారు వెయ్యి ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంట సాగుకు ప్రణాళిక రుపోందించామని రైతులు ఆలోచన చేయాల్సిన అవశ్యకత ఉందని ఏఓ సూచించారు.సర్పంచ్ రాగుల మొండయ్య,ఏఈఓ శ్వేత రైతులు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- గడా అధికారి ముత్యం రెడ్డికి వినతి పత్రం అందజేత



నవతెలంగాణ-గజ్వేల్

వీవోఏల సమస్యలు వెంటనే పరిష్మరించాలను కోరుతూ శనివారం గడా అధికారి ముత్యం రెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వివోఎ సంఘం అధ్యక్షులు నికిత రుక్మిణి ఎల స్వామి రాజు నరసింహులు యాదగిరి శ్రీనివాస్ రూపాలత బిక్షపతి రేణుక వసంత లక్ష్మి పాల్గొన్నారు.

ఎవరి తండ్లాట వారిది?

- కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం నాయకుల పాట్లు

నవతెలంగాణ-సిద్దిపేట

వచ్చే సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికలలో సిద్దిపేట నియోజకవర్గం నుండి హస్తం గుర్తుపై పోటీ చేయడానికి సుమారు పదిమంది నాయకులు సిద్ధమవుతున్నారు. తమకే కాంగ్రెస్ పార్టీ నుండి బీఫారం వచ్చి పోటీ చేస్తామని ఎవరికి వారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. తమ రాజకీయ గురువులు, ఇతర పార్టీలలో పనిచేసినప్పటికీ స్నేహం, ఒకే సామాజిక వర్గం ఇతర అంశాలతో తాము టికెట్టు తెచ్చుకోవాలని ఎవరి తండ్లాట వారు పడుతున్నారు. రాష్ట్ర ఏర్పడిన తర్వాత గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన వారు డిపాజిట్ కోల్పోవడంతో, ఈసారి ఏ విధంగానైనా గెలవాలని లక్ష్యంతో నాయకులు ప్రణాళికలను వేసుకుంటున్నారు.

టికెట్ ఆశిస్తున్న వారు

కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ, రాష్ట్ర అధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రులు, రాజకీయ గురువులు, ఒకే సామాజిక వర్గం, కాంగ్రెస్ అనుబంధ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు, ఇందులో ఏదో ఒకటి తమకు అనుకూలంగా ఉందని, తమకు టికెట్ రావడానికి వారు దోహదపడతారని ఆశతో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు ఎవరి కార్యక్రమాలను వారు నిర్వహించుకుంటున్నారు. పార్టీ పిలుపు మేరకు ఎవరిది వారు కార్యక్రమాలు చేస్తున్నారు, కొన్ని సమయాలలో కలిసి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గానికి చెందిన తాడూరి శ్రీనివాస్ గౌడ్, గూడూరి శ్రీనివాస్, దరిపల్లి చంద్రం, బొమ్మల యాదగిరి, సూర్య వర్మ, హరికృష్ణ, దేవులపల్లి యాదగిరి, గాడి పల్లి శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్ రావులతో పాటు మరి కొంతమంది టికెట్ ను ఆశిస్తున్నట్లు తెలుస్తుంది. వీరు తమకున్న పరిచయాలను ఆధారంగా అధిష్టానమును మెప్పించ తమకే టికెట్టు లభిస్తుందనీ ధీమాతో ఉన్నారు.



కర్ణాటక ఫలితాలతో కొంత ఉత్సాహం

కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎక్కువ సీట్లను గెలుచుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కర్ణాటక రాష్ట్ర ఫలితాలు కాంగ్రెస్ నాయకులలో నూతన ఉత్తేజాన్ని తీసుకువచ్చింది. దీంతో రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రజలలో మంచి ఆదరణ ఉందని, తమకు ఓటు బ్యాంకు తమకు కలిసొస్తుందని నాయకులు బేరిజు వేసుకుంటూ పోటీలో ఉండడానికి సిద్ధమవుతున్నారు. కానీ అధిష్టానం ఎవరికి టికెట్ ఇవ్వనుందో వేచి చూడాల్సి ఉంది.

నిరుపేద ఆడపిల్లలకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం

- హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ఆడబిడ్డల కుటుంబాలకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ అన్నారు. శనివారం హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోహెడ మండలానికి చెందిన 30 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. కోహెడ మండలంలో 1935 మంది లబ్దిదారులకు రూ.18 కోట్ల 39 లక్షల 2 వేల విలువ గల చెక్కుల పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంలో ఆడపిల్ల పుట్టినప్పటి నుండి పెళ్లి వరకు అనేక పథకాలు ప్రవేశపెట్టి అందిస్తున్నారన్నారు.భారతదేశంలో ఆడబిడ్డల పెళ్లిళ్ల కొరకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు కల్యాణ లక్ష్మి,షాదీ ముభారక్ పథకాన్ని అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు.



30న దళితుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-దుబ్బాక

అక్బర్ పేట భూంపల్లి మండలం కేంద్రంలోని ఎస్.బి.ఆర్ గార్డెన్స్‌లో ఈనెల 30న దళితుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు దుబ్బాక నియోజకవర్గం దళిత ఆత్మీయ సమ్మేళన కమిటీ అధ్యక్షుడు, మున్సిపల్ కౌన్సిలర్ ఆస యాదగిరి తెలిపారు. శనివారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో విలేకరులతో వారు మాట్లాడారు. ఈ సమ్మేళనానికి ముఖ్యాతిథిగా మెదక్ ఎంపీ,బిఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం దళితుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని,దళితులంతా బిఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు.వచ్చే ఎన్నికల్లో దుబ్బాక గడ్డపై బిఆర్ఎస్ జెండా ఎగరవేయడంలో దళితులంతా శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు.నియోజకవర్గ పరిధిలోని 8 మండలాలకు చెందిన ఎస్సీ,ఎస్టీ సర్పంచ్ లు,ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై దళిత సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆత్మీయ సమ్మేళన కమిటీ అధ్యక్షులు గుర్రాల శ్రీనివాస్, ర్యాకం శ్రీరాములు, కరికె శ్రీనివాస్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు ఆస స్వామి, బీఆర్ఎస్ దుబ్బాక మండలాధ్యక్షుడు బాణాల శ్రీనివాస్, జీడిపల్లి కిషన్, ఎర్రోళ్ల రాజు, ఆస పెద్ద ముత్యం, బండమీది మలయ్య, ఖాజీపూర్ మధు, మల్లుగారి ప్రేమ్‌కుమార్, వురున్నారు.



భూములందించిన రైతుల ఆశయం వృథా కానియ్యం

- భూ నిర్వాసితుల చెక్కులందజేతలో ఎమ్మెల్యే రసమయి

నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని దాచారం గ్రామ శివారులో పారిశ్రామిక సంస్థలను ఏర్పాటుచేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలనే ప్రభుత్వ సంకల్పానికి.. భూములందజేసిన రైతుల ఆశయాన్ని వృథా కానియ్యమని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో దాచారం గ్రామంలోని 124 సర్వే నంబర్ యందు 45 మంది భూ నిర్వాసితులకు సుమారు రూ.9 కోట్ల చెక్కలను ఎమ్మెల్యే రసమయి అందజేశారు.ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ అనుబంధ కమిటీల నాయకులు,భూ నిర్వాసితులు హజరయ్యారు.



ఆడబిడ్డల అడ్డగింత

124 సర్వే నంబర్ యందు భూ నిర్వాసితులకు పరిహారమందజేతలో అధికారులు చేతివాటం ప్రదర్శించి విస్తీర్ణం నమోదులో అన్యాయం చేశారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమకు తెలియకుండా అధికారులు అక్రమాలకు పాల్పడి పరిహారం అందజేస్తున్నారని మాకు పరిహారంలో వాట ఉంటుందని ఆడబిడ్డలు అడ్డు చెప్పడంతో పలువురి భూ నిర్వాసితులకు అధికారులు చెక్కులను నిలుపుదల చేశారు.

వీవోఏల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-మిరుదొడ్డి

గ్రామస్థాయిలో పనిచేస్తున్న వీవోఏల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని వీవోఏల సంఘం మండల అధ్యక్షురాలు యమున అన్నారు. శనివారం నాటికి వివో ఎ ల సమ్మె 10 రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో మహిళా సంఘాల అభ్యున్నతికై ఎంతగానో పనిచేస్తున్న విఓఏల ను ప్రభుత్వం గుర్తించకపోవడం సరికాదని అన్నారు. వివో ఏ ల కు ప్రభుత్వం కనీస వేతనం 26 వేల రూపాయలను అందించాలన్నారు. ప్రమాద బీమా పాలసీ 10 లక్షల రూపాయలను అమలు చేయాలని తెలిపారు. గ్రామాల్లో మహిళా సంఘాలకు ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చి మహిళా సంఘాల కు వడ్డీ లేని రుణాలు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామ సమైక్య అధ్యక్షులకు సమస్యలతో వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వివోఏలు స్వప్న ,మంగమ్మ ,సిద్దిరాములు ,భూపాల్ ,శ్యామల ,ప్రియాంక ,సుమలత, వెంకటలక్ష్మి తో పాటు తదితరులు పాల్గొన్నారు.



సేవా కార్యక్రమాలే కేఆర్ఆర్ ఫౌండేషన్ ధ్యేయం

నవతెలంగాణ-దుబ్బాక

మూఢనమ్మకాల నిర్మూలన, ఆత్మహత్యలు, ప్రమాదాల నివారణకు ఉపయోగపడే వాటితో పాటు మరెన్నో ప్రజా సేవా కార్యక్రమాలు చేయాలన్న తపనతోనే "మనకోసం కె.ఆర్.ఆర్ ఫౌండేషన్" ను స్థాపించడం జరిగిందని, అదే తన ధ్యేయమని కేఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి చెప్పారు. శనివారం దుబ్బాకలోని కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ద్విచక్ర వాహనదారులు అనేక సందర్భాల్లో ప్రమాదాలకు గురవుతున్నది హెల్మెట్ లేని ప్రయాణం వల్లేనని గ్రహించి తనలో చలనం మొదలైందన్నారు.అందులో భాగంగానే దుబ్బాక మండల వ్యాప్తంగా ద్విచక్ర వాహనదారులకు తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసిన నాణ్యతా ప్రమాణాలతో కూడిన హెల్మెట్ లను అందించే బృహత్తర కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు స్పష్టం చేశారు.మొదటగా దుబ్బాక మండల పరిధిలోని తన స్వగ్రామమైన "రాజక్కపేట గ్రామపంచాయతీ కార్యాలయం" వద్ద ఈనెల 21న ఉదయం 10 గంటలకు హెల్మెట్ల పంపిణీ కార్యక్రమాన్ని అడిషనల్ డీసీపీ (అడ్మిన్) ఎస్.మహేందర్,ఏసిపి దేవారెడ్డి ల చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి దుబ్బాక ఎంఆర్ఓ ఎండి.సలీం మియా,సిఐ మున్నూరు కృష్ణ,ఎస్ఐ బత్తుల మహేందర్ లు హాజరవుతున్నట్లు తెలిపారు.ఆయన వెంట కోమటిరెడ్డి రాధా మనోహర్ రెడ్డి,పాతూరి మోహన్ రెడ్డి,ఇల్లం రజనీకాంత్ రెడ్డి, రెడ్డి.మోహన్ రెడ్డి,మూర్తి కరుణాకర్ రెడ్డి,కోమటిరెడ్డి భాను,తోగుట అనిల్ ఉన్నారు.



సమసమాజ స్థాపన కోసం పోరాడాలి



నవతెలంగాణ- గజ్వేల్

ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సందర్భంగా క్యండిల్లతో నివాళులు అర్పించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ అధ్యక్షులు నాచారం శేఖర్ మాట్లాడుతూ సుందరయ్య అనుసరించిన మార్గంలో కుల మతాల ను పక్కన పెట్టి ప్రతి ఒక్కరూ మానవత్వాన్ని ప్రదర్శించాలని సాటి మానవుని గౌరవించి ఆత్మ అభిమానంతో గర్వంగా జీవించే పరిస్థితికి భిన్నంగా వ్యవహరిస్తున్న నేటి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సుందరయ్య అనుసరించిన బాటలో ముందుకు సాగాలని అన్నారు. గతంలో దళితులను అంటరానివారని అగ్ర కులల వారు వ్యవహరించిన సందర్భంలో నాడు పుచ్చలపల్లి సుందరయ్య దళితులను ఏకం చేసి క్రమ క్రమంగా మార్పులు తెవాడానికి అనేక పోరాటాలు నిర్వహించారని అన్నారు. దళితులను సాటి మనిషిగా గౌరవించాలని పేదవారి చేతిలోభూమి లేకపోవడంతో వెట్టిచాకిరికి గురి అవుతూ పేదరికంలో మగ్గుతున్నారని దున్నేవాడికే భూమి అనే నినాదంతో పేదల తరపున పోరాడి కొంతమేరకు భూములు పేదలకు దక్కేలా పోరాటం చేయడం జరిగిందని ఆత్మగౌరవంతో జీవించే పరిస్థితి వచ్చిందని అన్నారు. నేడు మన అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తొలగించి మనువాదాన్ని రాజ్యాంగం స్థానంలో తేవాలని తహతహలాడుతున్నారని ఈ బీజేపీ నిర్వహిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మతోన్మాదంపై పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్ణకర్,కళ్యాణి, శృతి, రంజిత్, కల్పన పాల్గొన్నారు.

కుల వృత్తులలో గీత వృత్తిని చేర్చాలి

నవతెలంగాణ-తొగుట



కుల వృత్తులలో గీత వృత్తిని చేర్చాలని తెలంగాణ కల్లుగీత వృత్తి దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి, లింగాపూర్ టిసియెస్ అధ్యక్షుడు అలువాల కిష్టా గౌడ్ డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఈత,తాటి వనాలను కల్తీ వేషన్ చేస్తున్న క్రమం లో కనుమరు గయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం గ్రామాలలో నిర్వహిస్తున్న నర్సరీలలో ఈత,తాటి, కర్జూర, ఓనుగు,గిరిక తాళ్ళ ను ప్రభుత్వ భూముల్లో, ఆసక్తి గల గీత కార్మికుల స్థలాలల్లో పెంపకానికి చర్యలు చేపట్టాలన్నారు. వనాల పెంపకం కోసం ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని గీత కార్మికుల ను ఆదుకోవాలన్నారు.గీతా కార్మికులను కుల వృతులలో చేర్చాలని డిమాండ్ చేశారు.

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని మిరుదొడ్డి మండల అధ్యక్షుడు బిక్షపతి అన్నారు. శనివారం విరుదొడ్డి తాసిల్దార్ కు రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించాలని తాసిల్దార్ ఉదయశ్రీకి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ డీలర్లకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.రేషన్ డీలర్ల కు ప్రభుత్వం గౌరవ వేతనం ప్రకటించాలని సమస్యలు పరిష్కరించండి ఏడల జూన్ 5 నుండి సమ్మె బాట పడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అజయ్, రేషన్ డీలర్లు లింగం, షాబొద్దిన్, సంజీవులు, కిష్టయ్య, రఫీ భవాని తదితరులు పాల్గొన్నారు

ఎమ్మెల్యేను పరామర్శించిన గజ్వేల్ నేతలు



నవతెలంగాణ-గజ్వేల్

మల్కాజ్గిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కొంతకాలం నుండి అనారోగ్యంతో ఇంటిలోనే విశ్రాంతి తీసుకుంటున్నారని తెలుసుకున్న గజ్వేల్ నేతలు దేవీ రవీందర్, జైపాల్ రెడ్డి, బ్రహ్మచారి తదితరులు శనివారం అల్వాల్లో ఆయన ఇంటిలో కలిసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా ముఖ్య నాయకుడు మైనంపల్లి హనుమంతరావు గతంలో ఎమ్మెల్యేగా పని చేశారు. ప్రస్తుతం మల్కాజిగిరి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఆరోగ్యం కాపాడుకోవాలని ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయనకు విజ్ఞప్తి చేశారు. తనను కలిసినందుకు వచ్చినందుకు స్థానిక గజ్వేల్ నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

దుంపలపల్లిలో ఆర్ఆర్ఆర్ కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని దుంపలపల్లి వార్డులో రియూస్,రెడ్యూస్, రీసైకిల్ (ఆర్.ఆర్.ఆర్) కేంద్రాన్ని 4 వ వార్డ్ కౌన్సిలర్ ఇల్లందుల శ్రీనివాస్ తో కలిసి మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పురపాలికను స్వచ్ఛ దుబ్బాక గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు.ప్రజలు తమ ఇళ్లలో ఉన్న పాడైపోయిన, పనికిరాని ప్లాస్టిక్,ఇనుప సామాగ్రిని ఆర్.ఆర్.ఆర్ కేంద్రంలో ఇవ్వాలని,వీటిని కేజీల చొప్పున తూకం వేసి డబ్బులు ఇస్తామన్నారు.దుంపలపల్లి 4,5 వార్డుల ప్రజలు "వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆర్ఆర్ఆర్ కేంద్రాన్ని" సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.ఇంచార్జ్ శానిటరీ ఇన్ స్పెక్టర్ మట్టి దిలీప్ కుమార్,ఆర్పి లు,మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

22న మహంకాళి విగ్రహం పునఃప్రతిష్ఠ మహోత్సవం



నవతెలంగాణ-మర్కుక్





మర్కుక్ మండల కేంద్రంలో మొర్సు బుచ్చి రాంరెడ్డి మాలి పటేల్ పొలంలో పురాతన మహంకాళి అమ్మవారి విగ్రహం లభించింది. వారసులైన మొర్సు ప్రశాంత్‌రెడ్డి, నర్సింహ్మా రెడ్డి అమ్మవారి విగ్రహా పున:ప్రతిష్ఠ మహోత్సవాలను ఈనెల 22 నుండి 24 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ఈ నెల 22న గోపూజ, గణపతి పూజ, స్వస్తివాచనం, 23న జ్యేష్ఠ శుద్ధ చవితి మంగళవారం అధివాసాంగ ఆవాహిత దేవతా హెరీమములు, పూజలు, మూలమంత్ర హవనం, 24న ఆవాహిత దేవతా పూజలు, అధివాసాంగ హెరీమములు, ప్రసాది సంస్కారం, గర్తసంస్కారం, అన్నదాన ఉంటుందని తెలిపారు. అమ్మవారి విగ్రహం ప్రతిష్ఠకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మొర్సు ప్రశాంత్ రెడ్డి తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని మొర్సు నర్సింహ్మా రెడ్డి కోరారు.

రైతు సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి

నవతెలంగాణ- గజ్వేల్



రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని గజ్వేల్ మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షులు చెరుకు చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా రైతు సంక్షేమ విషయంలో పట్టించుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రత్యేక దృష్టితో ప్రతి మండలానికి నిధులు మంజూరు అవుతున్నాయని ఆయన చెప్పారు. గజ్వేల్ మండలం శ్రీగిరి పల్లి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని, మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్లను వినియోగించుకోండి

- కమిషనర్-మల్లారెడ్డి



నవతెలంగాణ-జహీరాబాద్

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జహీరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఆర్‌ఆర్ సెంటర్లను వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి అన్నారు. శనివారం జహీరాబాద్ మునిసిపాలిటీ పరిధిలో వచ్చేనెల 5వ తేదీన ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం సూచనలు మేరకు జహీరాబాద్ మునిసిపాలిటీ నందు మేరా లైఫ్ మేరా స్వచ్ఛ శహర్ కార్యక్రమం ద్వారా ప్రతి వార్డ్ నందు ఒక ఆర్ ఆర్ అర్ రెడ్యూస్, రీ సైకిల్, రి యూజ్ సెంటర్ ని ఏర్పాటు చేయాలని ఆదేశించారని తెలిపారు. ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్ల వద్ద ఈ నెల 20 వ తేది నుండి జూన్ 05 వ తేది వరకు పొడి చెత్త సేకరణ నిర్వహించడం జరుగుతుంది. జహీరాబాద్ పట్టణంలోని 37 వార్డ్ ల నందు ఏర్పాటు చేసిన ఇ సెంటర్లను పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని , తమ ఇండ్ల లో నిరూపయోగంగా ఉండే దుస్తులు, బూట్లు, చెప్పులు, టోపీలు, పరుపులు, బేడీషీట్లు, దుప్పట్లు, పుస్తకాలు, బ్యాగ్ లు, పిల్లలు ఆడుకొనే ఆట వస్తువులు, బొమ్మలు, ఇనుప కుర్చీలు, టేబుల్స్ మరియు ఎలక్ట్రానిక్ పరికరాలు తదితర వస్తువులు ఈ సెంటర్లలో అందిస్తే వారు అవసరం ఉన్న ఇతరులకు వాటిని అందజేస్తామని లేదా రీసైకిల్ చేయుటకు పంపిస్తామని తెలిపారు. ఈ సెంటర్లలో నిరూపయోగంగా ఉన్న వస్తువులను ఇవ్వదలచిన వారు తమ వార్డ్ లో ఏర్పాటు చేసిన ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్‌లో ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో మెప్మా అధికారులు, సానిటరీ ఇన్స్పెక్టర్ సంధ్యారాణి, రాజ్ కుమార్, రవీందర్ రెడ్డి జవాన్ లు పాల్గొన్నారు.

అమృత ఫలం మామిడి

- ప్రకృతి సహజమైన పండు మామిడి
- మామిడి పండులో ఆరోగ్య ప్రయోజనాలు



నవతెలంగాణ-మునిపల్లి

వేసవి కాలంలో మామిడి పండ్లు ఎక్కువగా పండే పంట. సమ్మర్ సీజర్ మార్కెట్లో డిమాండ్ ఎక్కువగా ఉంటుంది, రోడ్లపై ఎక్కడ చూసి అనేక రకాల జాతుల పండ్లు నోరూరుస్తుంటాయి, పండ్లలో రారాజుగా పేరొందిన మామిడి నేడు విషతుల్యంగా మారుతోంది. మామిడి పండులో పొటాషియం, మెగ్నీషియం ఎక్కువగా ఉంటాయి. అవి అధిక రక్తపోటు నుండి రక్షిస్తాయి, మామిడిలో ఉండే విటమిన్- సి సైబర్ శరీరానికి హాని చేసే కొలెస్ట్రాల్ ని తగ్గిస్తాయి, జీర్ణ సంబంధిత సమస్యలను మామిడిపండు దూరం చేస్తుంది. మామిడి చెట్టు ఆకులు ఔషధశాస్త్రం మామిడి లేదా ఆకులలో ఆరోగ్య ప్రయోజనాలు కలిగిన్నాయి. యాంటీ డయాబెటిక్, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఫంగల్, ఇంతటి అమృత గుణ లక్షణాలు ఉన్న మామిడిని విషతుల్యంగా మారుస్తున్నారు వ్యాపారులు. కాల్షియం కార్బెడ్, ఎథిలిన్ పౌడర్ వంటి కెమికల్ ద్వారా మామిడిని మాగ పెడుతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నా పట్టించుకునే వారే లేరు. మామిడికాయలు త్వరగా పక్వానికి వచ్చేందుకు ఇలాంటి ప్రాణాంతకమైన కెమికల్స్ ఉపయోగిస్తున్నారు. పండు పైభాగంగా మాత్రము పచ్చగా లేదా ఎర్రని రంగులో కనిపిస్తుంది. లోపలి భాగం మామూలుగానే ఉంటుంది. దీని ద్వారా ప్రజలు అనారోగ్యానికి కారణమవుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రజల ఆరోగ్య భద్రత దృశ్య అధికారులు ఎప్పటికప్పుడు మామిడి పక్వానికి విశే ప్రదేశాలపై తనిఖీలు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని పలువురు వేరుకుంటున్నారు.

నూతన గృహ ప్రవేశానికి హాజరైన చింత ప్రభాకర్



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి మండలం నాగపూర్ గ్రామ సర్పంచ్ అమృతరాజు నూతన గృహ ప్రవేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన టీఎస్.హెచ్.డి.సి ఛైర్మెన్ చింత ప్రభాకర్‌ను సర్పంచ్ అమృతరాజు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి. మల్లేష్, జి. సాయిలు, మాజీ జెడ్పీటీసీ మనోహర్ గౌడ్ , బీఆర్ఎస్ పార్టీ మం.అధ్యక్షులు చక్రపాణి ,పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు,ఎంపీటీసీ మౌనిక నాగరాజ్, జలంధర్ రావు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

లక్షలోపు రుణాలను ఏక కాలంలో మాఫీ చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

ముఖ్యమంత్రి కెసిఆర్ 2018లో ప్రకటించిన లక్షలోపు రుణాలను ఏక కాలంలో మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి జిల్లా శిక్షణ తరగతులు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ సర్దార్ అధ్యక్షతన కేకే భవన్లో నిర్వహించారు. అనంతరం శోభన్ మాట్లాడుతూ వానాకాలం సాగు మరో నెల రోజులలో ప్రారంభం అవుతుందని అన్నారు. పంట రుణాలు బ్యాంకులు రైతులకు ఇవ్వకపోవడంతో అధిక వడ్డీకి ప్రైవేట్ వారిపై ఆధారపడుతున్నారని అన్నారు. బ్యాంకులు కొత్త టెక్నిక్‌ను పాటించి రుణాలు ఇచ్చినట్లు గణాంకాలు చూపుతున్నాయని అన్నారు. పాత రుణాలను తిరిగి కొత్త రుణాలుగా మార్చి బుక్ అడ్జెస్ట్‌మెంట్ చేస్తున్నారని అన్నారు. కెసిఆర్ ప్రకటించిన రుణమాఫీ పథకం అమలు కాకపోవడం వలన రైతులు బాకీలు పడిపోయారని అన్నారు. 2018లో చేసిన రుణమాఫీ ప్రకటన చేసినప్పుడు రూ.21,557 కోట్లు ఉండగా, 2023 ఫిబ్రవరి 14 నాటికి ప్రభుత్వం చెల్లించినది రూ.1,206 కోట్లు



మాత్రమేనని అన్నారు. 2020-24 బడ్జెట్‌లలో రూ.6,385 కోట్లు కేటాయింపు చూపారని అన్నారు. ఇంకా రూ.13,966 కోట్లు ప్రభుత్వం చెల్లించాలని గుర్తు చేశారు. 4వ విడత పూర్తిగా మాఫీ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. అప్పుడే రైతులు రుణ భారం తగ్గుతుందని అన్నారు. రైతులు దాదాపు 20 వేల కోట్లు ప్రైవేట్ రుణాలు తెచ్చుకొని వ్యవసాయం చేయడంతో పంటలు దెబ్బతిని రుణగ్రస్తులై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఏటా రాష్ట్రంలో 648 మంది రైతులు సగటున ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు ఎన్‌సిఆర్‌బి జాతీయ నివేదికలు తెలియజేస్తున్నాయని అన్నారు. మిగిలిన వారికి ఒకే విడతలో రుణమాఫీ అమలు చేయాలని కోరారు. దీనివల్ల రైతులకు కొత్తగా



రుణాలు లభించే అవకాశం ఉంటుందని అన్నారు. అటూ రైతులు చెల్లించకా, ఇటూ ప్రభుత్వం చెల్లించకపోవడంతో బాకీ ఉన్న రైతులకు రుణం ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. వెంటనే రైతులకు పంట రుణాలు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఇవ్వాలని, అర్హత గల వారికి రుణాలు ఇవ్వడానికి ఎలాంటి అభ్యంతరం చెప్పకూడదని, బ్యాంకర్లకు ప్రభుత్వం అదేశాలిచ్చి పంట రుణాలు ఇవ్వడానికి వీలుగా ఏఈఓల ద్వారా ఏర్పాటుచేసి చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం సంగారెడ్డి జిల్లా కార్యదర్శి కె రాజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు, యాదవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను కేటాయించాలి

- ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ బాలయ్య

నవతెలంగాణ-వట్ పల్లి

ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేస్తూ.. ప్రభుత్వము వ్యవహరిస్తున్న తీరుపట్ల ప్రజలలో చైతన్యం నింపుతూ.. ప్రభుత్వంపట్ల ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎటువంటి లాభాపేక్ష లేకుండా నిత్యం శ్రమిస్తున్న నియోజకవర్గంలోని అన్ని మండలాల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలను కేటాయించాలని ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ బాలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాటల గారడితో పాలన సాగిస్తున్నది తప్ప ప్రజాసంక్షేమం కనబడటం లేదన్నారు. గతంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ గా ఉన్నప్పుడు నియోజకవర్గంలో అప్పటి మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ సహకారంతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. నేడు నియోజకవర్గంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి శాశ్వతమైన పనులు జరగడం లేదన్నారు. మారుమూల గ్రామాలకు చెందిన రహదారులు చిద్రమై కంకర తేలి కాలినడకన ప్రయాణాన్ని సాగించలేక నరకయాతన అనుభవిస్తుంటే నిధులు మంజూరైన టెండర్లు వేస్తున్నప్పటికీ కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని సాకులు చూపి రోడ్ల మరమ్మతులకు పూనుకోకపోవుడము ఆవేదన కలిగిస్తుందని వాపోయారు. కొన్ని గ్రామాలకు కంకర వేశారు బీటీ వేయకపోవడంతో ద్విచక్ర వాహనాలు స్లిప్పై పడుతున్న సంఘటనలు కూడా వినబడుతున్నాయన్నారు. కర్ణాటకలో గెలిచినంత మాత్రాన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుస్తుందని పగటి కలలు కనడం ఆ పార్టీ అవివేకానికి నిదర్శనం అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం పట్ల ప్రజావ్యతిరేకత మొదలైందని ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా మాయ మాటలతో కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతుందన్నారు. దళిత బంధు పేరుతో దళితులను దగ చేయడం తప్ప వేరొకటి కాదన్నారు.



కెసిఆర్ మాటలను నమ్మితే నట్టేట మునగడం ఖాయమన్నారు. తెలంగాణ ద్రోహులను అక్కున చేర్చుకొని పదవులను కట్టబెట్టి ఉద్యమకారులను అనగదొక్కిన ఘనత కెసిఆర్ కే దక్కిందన్నారు.వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోవడం ఖాయమన్నారు. ఆందోల్ బిజెపి అభ్యర్థిగా నేనే ఉంటాను అన్నారు. అయినప్పటికీ అధిష్టానం నిర్ణయం మేరకు ఏ అభ్యర్థికి పార్టీ టికెట్ కేటాయించిన పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. స్థానికేతరుల కాలము ముసిందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు కూడా స్థానిక అభ్యర్థులను పోటీలో దింపేందుకే ఆలోచిస్తున్నట్లు తెలుస్తుందన్నారు. ఆయన వెంట రాజు. జైపాల్. నర్సింలు న్నారు.

వివేకానందుని మార్గంలో నడవాలి

నవతెలంగాణ - సదాశివపేట

విద్యార్థులు కష్టపడి, , వివేకానందుని మార్గంలో ఆదర్శవంతులుగా మారాలని తార కళాశాల ప్రిన్సిపాల్ కే ఎస్ వి. ప్రసాద్ అన్నారు. సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలల 39 వార్షికోత్సవ సందర్భంగా కళాశాలలో జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరయిన ఆయన ప్రసంగిస్తూ 12 గోల్డ్ మెడల్స్ ఇస్తున్న సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల గొప్పతనాన్ని కొనియాడారు. సభకు ప్రిన్సిపాల్ ఆచార్య పతంజలి అధ్యక్షత వహించారు. ప్రస్తుతం కమీషనర్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ లో అకడమిక్ ఆఫీసర్ గా పనిచేయుచున్న కరుణాకర్ మాట్లాడుతూ వేసవి వెన్నెలలో చల్లదనం కలిగించేది విద్యార్థుల ఆత్మీయ త అని చెప్పారు. కళాశాల ఆంగ్లోపన్యాసకులు శ్రీ వినాయక కుమార్ సభకు ప్రయోక్తగా వ్యవహరించగా , కళాశాల బాటనీ ఉపన్యాసకులు అనురాధ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, గోల్డ్ మెడల్ అందుకోవటానికి వచ్చిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు.



గజ్వేల్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు

నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల అభివృద్ధి చెందాలని రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. శనివారం గజ్వేల్ మున్సిపల్ 15వ వార్డు కౌన్సిలర్ మెట్టయ్య తో పాటు తెలంగాణ రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం గౌరవ అధ్యక్షులు దేవి రవీందర్, జిల్లా లైబ్రరీ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తో పాటు గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ వహిస్తున్న నేపథ్యంలో నిధుల కొరత లేదన్నారు. పార్టీ బలోపేతానికి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి ఈ నాలుగు నెలల పాటు ప్రజల్లో ఉండాలని గజ్వేల్ నియోజకవర్గం చెందిన నాయకులకు మంత్రి హరీష్ రావు సూచించారు. సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బి ఆర్ ఎస్ పార్టీ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు తెలుసుకోవాలని తక్షణ పరిష్కారం కోసం తన వంతు సహకారం అందిస్తానన్నారు.



నవతెలంగాణ

ముదిరాజ్ యువసేన నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షులుగా నల్ల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా అర్జున్

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ మండల ముదిరాజ్ యువసేన నూతన కమిటీని శనివారం ముదిరాజ్ సంఘం తాలూకా అధ్యక్షుడు దిగంబర ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. అధ్యక్షునిగా నల్ల ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా అనిల్ భాస్కర్ ,కృష్ణ, గణేష్, ప్రధాన కార్యదర్శిగా అర్జున్, కార్యదర్శిగా భోగచంద్రశేఖర్, యాదగిరి, సత్యనారాయణ ,చందు, కోశాధికారిగా చందు, సలహాదారుడుగా, విక్రమ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నర్సాపూర్ మండలంలో ముదిరాజ్ సంఘం బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామన్నారు.

రామాలయ పునర్నిర్మాణంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్



పెద్దశంకరంపేటలో రామ మందిరం పునర్నిర్మాణ కార్యక్రమం లో భాగంగా బాలలయంలో దేవతామూర్తుల ప్రతిష్ట కార్యక్రమాలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు హెూమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మూడు రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు గుజ్జరి కనకరాజు. తెలిపారు. ఈ కార్యక్రమంలో పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు మురళి పంతులు, ఆలయ కమిటీ సభ్యులు కందుకూరి రవీందర్, అనిల్ కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

అనాధాశ్రమంలోని చిన్నారులకు ఆహార సరుకుల పంపిణీ

నవతెలంగాణ-రేగోడు



రేగోడు జెడ్పీటీసీ యాదగిరి పుట్టినరోజు సందర్భంగా శనివారం హైదరాబాదులోని గుడ్ షే ఫర్డ్ అనాధాశ్రమం పిల్లలకు ఆహార సరుకులు అందించారు. తన పుట్టినరోజు సందర్భంగా అనాధ ఆశ్రమం పిల్లలకు తనకు తోచిన సహాయం చేశానని యాదగిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరి కుమారుడు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద వధువుకు పదివేల ఆర్థిక సాయం

నవతెలంగాణ-కౌడిపల్లి



నూతన వధువుకు దివంగత చిలుముల ఆశిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా మండల పరిధిలోని కూకట్‌పల్లి గ్రామానికి చెందిన రవీందర్ గౌడ్ మమత కూతురు సమితకు పుస్తె మట్టెలకు రూ.10వేల నగదును శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు చిలుముల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో కూడా నిరుపేద కుటుంబాలకు పుస్తె మట్టెలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలో నిరుపేద కుటుంబాలు ఎవరైనా చనిపోతే వారికి చావు ఖర్చులకోసం నగదు అందించామన్నారు పెళ్లిళ్లకు బియ్యం నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా ట్రస్ట్ ముందుకు సాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ తిరుమలేష్ , ఎస్ఎంసి చైర్మన్ జగన్, ముదిరాజ్ సంఘ గ్రామ అధ్యక్షుడు భుజరంపేట మల్లేష్, పాల్గొన్నారు

నిరుపేదకు ఆర్థిక సాయంతో చేయూత

నవతెలంగాణ-పాపన్నపేట



యూసుఫ్‌పేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఒక మహిళ శనివారం మృతి చెందారు. అంత్యక్రియలకు సైతం డబ్బు లేకపోవడంతో ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ దాసయ్య, ఎంపీటీసీ జ్యోతి సాయిలు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డికి సమాచారమిచ్చారు. విష్ణువర్ధన్ రెడ్డి స్థానిక మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డికి విషయాన్ని తెలియజేశారు. తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి రూ. 10,000/- ఆర్థిక సహాయాన్ని ఎంపీటీసీ జ్యోతి సాయిలు ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. సర్పంచ్ దాసయ్య, ఎంపీటీసీ జ్యోతి సాయిలు గ్రామస్థులు నాయకులు తదితరులు ఉన్నారు.

షోకాజ్ ఇచ్చినా తీరు మారలే..!

మండల అభివద్ధి అధికారి విధులకు డుమ్మా
ఖాళీ కుర్చీలే దర్శనమిస్తున్న వైనం
జిల్లా మీటింగ్స్ ప్రత్యేక సెమినార్లంటూ విధులకు ఎగనామం
సమస్యలు తెలిపేందుకు వచ్చిన ప్రజలు వెనుతిరుగుతున్న వైనం

నవతెలంగాణ - ఝరాసంగం



అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను తీర్చాల్సిన అధికారులే విధులకు డుమ్మా కొట్టి వారి ప్రత్యేక పనులకు హాజరవుతున్నారు. జిల్లా మీటింగ్లు, ఇతర ప్రత్యేక సెమినార్లు అంటూ అధికారులు వారి విధులకు గైరాజరైతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. సోమవారం ఉదయం ఒక్కరోజే అధికారులు కార్యాలయానికి వచ్చి హడావిడి చేసి ఇక తమ మిగిలిన రోజుల పని పూర్తిగా అయిపోయిందంటూ చేతులు దులిపేసుకుంటున్నారు. మండల ప్రజా పరిషత్ అభివద్ధి కార్యాలయంలో 33 గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రతి బుధవారం మీటింగులు తప్ప, మిగిలిన రోజులలో మండల అభివద్ధి అధికారి ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి శనివారం కార్యాలయంలో క్రింది స్థాయి సిబ్బంది తప్ప ప్రజలకు ఏ ఒక్క అధికారి అందుబాటులో ఉండడం లేదు. ఇదే తరహాలో ఆయా శాఖల అధికారులు కూడా వ్యవహరిస్తున్నారు. ఆయా శాఖల పనితీరును పరిశీలించాల్సిన మండల ప్రత్యేక అధికారి పర్యవేక్షణ కోరబడినట్లు కూడా విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై 'నవతెలంగాణ' ఎంపీడీవో కార్యాలయంతో పాటు పలు శాఖల కార్యాలయాలను సందర్శించింది.

ఉన్నత అధికారులే ఇలా వ్యవహరిస్తే..?

పలు గ్రామాల నుండి తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు రోజువారీగా అధికారులకు విన్నవించుకునేందుకు వస్తుంటారు. అధికారులకు బదులుగా కార్యాలయంలో ఖాళీ కుర్చీలు మాత్రమే దర్శనమిస్తున్నాయి. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా అధికారులు వ్యవహరించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత అధికారులే ఇలా వ్యవహరిస్తే..గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పరిస్థితి ఇంకెలా ఉంటుందో? అని స్పష్టంగా అర్థం అవుతుంది. మండల కేంద్రాలలో అధికారులు విధులకు గైర్హాజారు కావడంతో సమస్యలను పరిష్కరించుకునేందుకు వచ్చిన ప్రజలు వెనుతిరిగిపోవాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. గ్రామాలలో మంచినీరు రావడం లేదని నిన్నకాక మొన్న సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు అధికారులను నిలదీసిన కూడా వారిలో చలనం లేకపోవడం దేనికి సంకేతం. ఇదంతా ఒక ఎత్తు అయితే గత నాలుగు నెలల క్రితం హరితహారం మొక్కల నిర్వహణపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎంపీడీవోకు షోకాస్ నోటీసులు ఇవ్వడంతో పాటు పంచాయతీ కార్యదర్శి కి సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. అయినా కూడా అధికారులలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. జిల్లాస్థాయి అధికారులు మండల కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు చేసినప్పుడే రెండు, మూడు రోజులు హడావిడి కనిపిస్తుంది తప్ప మిగతా రోజులలో వారి వీధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

సెలవుపై వెళ్లలేదు

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అందుబాటులో లేని విషయాన్ని స్థానిక సూపరింటెండ్ మారుతి విక్టోబాను వివరణ కోరగా ఎంపీడీవో ఎలాంటి సెలవులపై వెళ్లలేదన్నారు. సీఎం కప్పు కార్యక్రమంలో గెలుపొందిన టీం సభ్యులకు టీ షర్టు పై ప్రింటింగ్ నిమిత్తం హైదరాబాద్ వెళ్లారని, సాయంత్రం 5 గంటల నుండి సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌తో సెమినార్లో పాల్గొంటారని సమాధానం ఇచ్చారు.

ప్రహరీ గోడ సమస్య పరిష్కరించకుండానే వెళ్లారు

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ప్రహరి గోడ సమస్యను పరిష్కరించేందుకు మెదక్ ఆర్డీఒ సాయిరాం శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉన్నత పాఠశాల ప్రహరి గోడ సమస్యను పరిష్కరించడానికి వచ్చి మధ్యతరంగా వెళ్ళి పోయారని జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ ఆరోపించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ విలేకర్లతో మాట్లాడుతూ నిజాంపేట మండల కేంద్రంలో సర్వే నెం. 1092, 1144,1143 లలో ఉన్న స్థలాన్ని మాజీ సర్పంచ్ వడ్ల తిరుమలయ్య గత 10 సంవత్సరాల క్రితం వెంచర్ చేస్తూ అందులోని 10శాతం భూమి గ్రామ పంచాయితీకి ఇవ్వాసి ఉండగా అదే భూమి ప్రస్తుతం ఇప్పుడు రియల్ ఎస్టేట్ ధరలు పెరగడంతో10శాతం భూమిని ధాన పూర్వకంగా చూపడం సబబు కాదన్నారు. తిరుమలయ్య ప్రస్తుతం దాన రూపకంగా ఇచ్చిన భూమి వివిద ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఇట్టి భూమిలను దానంగా ఇచ్చినట్లయితే గ్రామపంచాయితీకి ఇవ్వాల్సిన 10 శాతం భూములు ఎక్కడని ఆయన ప్రశ్నించారు. ఆ వెంచరులో ఉన్న రోడ్లు, 10 శాతం భూమిని గ్రామపంచాయితీకి వెంటనే రిజిస్టేషన్ చేయించాలన్నారు. అదేవిధంగా గ్రామపంచాయితీలో గత కొద్ది రోజులుగా ఉన్న సమస్యను పరిష్కరించడానికి వచ్చిన ఆర్డీఒ సాయిరాం సమస్యను పూర్తిగా వినకుండా మద్యలో నుండే వెనుదిరిగి వెళ్ళడం ఎంత వరకు సమజసమన్నారు. గ్రామ పంచాయితీకి రావాల్సిన 10 శాతం భూమిని చూయించి గ్రామానికి ప్రజలకు న్యాయం చేయాలన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్ళి సమస్యను పరిష్కరించడానికి ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సిద్దరాములు,డీఈఒ రాదకిషన్, ఎంఈఒ నీలకంఠ, తహసీల్దార్లు ప్రభాకర్,గంగ ప్రసాద్, గ్రామస్థులు పప్పుల బాపురెడ్డి, కిష్టారెడ్డి, జీపీ స్వామి, శ్రీనివాస్, జాల పోచయ్య, జాల శ్రీకాంత్ వెంకటేశ్ గౌడ్, తాడెం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత

నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల 30 మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శనివారం హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ చెతులమీదుగా అందజేసినట్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదకుంటుంబాలలో వెలుగులు నింపాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొక్కుల కీర్తి సురేష్, ఫ్యాక్స్ ఛైర్మన్ పెర్యాల దెవేందర్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సర్పంచ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

మండలంలోని కూరెళ్ళ గ్రామ సర్పంచ్ గాజుల రమేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని క్యాంపు కార్యాలయం లో శనివారం ఎమ్మెల్యే సతీష్‌కుమార్ జన్మదిన శుభాకాంక్ష లు తెలిపారు.

రైతులు ఆర్థికంగా ఎదగాలి

నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో ఉప సర్పంచ్ మండల ఫోరమ్ మండల అధ్యక్షులు బింగి మల్లేష్ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులందరూ ఆర్థికంగా ఎదగాలన్నని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య ఉద్దేశమని అన్నారు. . జై కిసాన్ జై జవాన్ అనగానే సరిపోదని రైతులందరూ బాగుంటేనే రాజ్యం బాగుంటుందన్నారు.

బాగా చదివి సమాజానికి సేవ చేయాలి

నవ తెలంగాణ - సిద్దిపేట

బాగా చదివి ఉన్నత స్థానానికి చేరి, సమాజానికి తనవంతు సేవ చేయాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి అన్నారు. వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామానికి చెందిన కాసన్నగొట్టు అమర్నాథ్-సుజాతల కుమారుడు సంతోష్ కుమార్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూప్ లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించినందుకు , స్థానిక వైశ్య భవనంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ చింత రాజేంద్రప్రసాద్, వాసవి యూత్ క్లబ్ ప్రెసిడెంట్ అరవపల్లి హరికిరణ్, వైశ్యభవనం అధ్యక్షుడు గట్టు రవీందర్, వాసవి క్లబ్ సెక్రటరీ చకిలం రవి, చొక్కారపు శ్రీధర్, వాసవి వనిత క్లబ్ కోశాధికారి తిమిశెట్టి విజయలక్ష్మి, గ్రీటింగ్ చైర్మన్ మర్యాల వీరేశం , సంతోష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా బీఆర్ఎస్వి ఉపాధ్యక్షుడు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పట్టణ బీఆర్ఎస్వి ఉపాధ్యక్షులు రాచకొండ సాయి మహేష్ పుట్టినరోజు ను నాయకులు ఘనంగా నిర్వహించారు. శనివారం మంత్రి తన్నీరు హరీశ్ రావు నీ వారి నివాసంలో కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. పార్టీలో కోసం కష్టపడాలని, అనుకున్న విజయ సాధించాలంటు మంత్రి హరీష్ రావు సాయి మహేష్ కి చెప్పడం జరిగిందన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధి పనులు ఎలా జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్యాణ్ కర్ నర్సింగరావు, గజ్వేల్ పట్టణ యూత్ అధ్యక్షుడు స్వామి చారి మార్కెట్ డైరెక్టర్ శీలాసారం ప్రవీణ్, నాలుగో వార్డ్ అధ్యక్షులు ఎక్కడ దేవి కనకరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

68వ రోజుకు చేరిన ఆత్మగౌరవ యాత్ర

నవ తెలంగాణ మిరుదొడ్డి

పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మిరిదొడ్డి మండల్ అల్వాల్ గ్రామంలో 68వ రోజు దుబ్బాక ఆత్మ గౌర యాత్రలో భాగంగా గడపగడపకు తిరుగుతూ ప్రజా సమస్యలను తెలుసుకున్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, మద్దెల రాజేశం ,వెంకట్, కుమార్ , సుదర్శన్ రామచంద్రం పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థులను అభినందించిన మంత్రి

నవ తెలంగాణ - సిద్దిపేట

జిల్లా తైక్వాండ అసోసియేషన్ విద్యార్థులు గత వారం హైదరాబాదులో బ్లాక్ బెల్ట్ సాధించిన సందర్భంగా, జాతీయస్థాయిలో రాణించిన తైక్వాండో విద్యార్థులను మంత్రి హరీశ్ రావు శనివారం తన క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ, డివైఎస్ఓ నాగేందర్, స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ పాల సాయిరాం, తైక్వాండో జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ రామ్మోహన్ , తైక్వాండో జిల్లా కార్యదర్శి రాచకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.